
VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
Australia Canada U.K U.S.A New Zealand
AAERI QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
91(40) 27626184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 67, పేజీలు - 08
శుక్రవారం, జులై 5, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## పీసీసీ చీఫ్, కేబినెట్ విస్తరణపై
# వెనుకడుగు
### - తెలంగాణ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరాటమా.?



లొల్లి అనేక నియోజకవర్గాల్లో పార్టీని ఇబ్బందులు పెడుతోంది.

**కేబినెట్ మంత్రుల పేర్లను ఖరారు చేసుకోలేకపోయిన రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఢిల్లీకి, హైదరాబాద్ కు మధ్య పరుగులు పెడుతున్నారు. టీ పీసీసీ చీఫ్ పదవి కోసం కొందరు మంత్రి పదవుల కోసం మరికొందరు హడావుడి పడుతున్నారు. రేవంత్ రెడ్డి గత వారంలో నాలుగు రోజులు ఢిల్లీలోనే ఉన్నారు. అగ్రనేతలందరితో సమావేశం అయ్యారు. ఇంత కసరత్తు చేసిన తర్వాత కూడా టీ పీసీసీ చీఫ్ ను ప్రకటించలేకపోయారు. ఖాళీగా ఉన్న మంత్రి పదవుల్ని భర్తీ చేయలేక విస్తరణను వాయిదా వేసుకున్నారు. ఓ వైపు చేరికలతో ఏర్పడుతున్న మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ లో కేబినెట్ విస్తరణ కసరత్తు ప్రారంభం అవగానే అంతర్గతంగా అసలు రాజకీయం ప్రారంభమయింది. రేవంత్ రెడ్డి సీఎం అయినా ఆయన చాయిస్ ప్రకారం మంత్రుల్ని తీసుకునే పరిస్థితి లేదు. సీనియర్ నేతలు ఎవరికి వారు తమ జాబితాల్ని హైకమాండ్ కు పంపిస్తున్నారు. మరో వైపు ఆకర్ష్ ద్వారా పార్టీలో చేర్చుకున్న వారికీ పదవులివ్వాలని రేవంత్ భావిస్తున్నారు. గవర్నర్ తోనూ సంప్రదింపులు జరిపారు. కానీ ఆయన ఆయన ఇవ్వాలనుకున్న వారికి పదవులు ఇచ్చే పరిస్థితి లేదు. లోక్ సభ ఎన్నికల్లో ఆశావహులతో గట్టిగా పని చేయించడానికి వాటిని తాయిలాలుగా చూపించాలని ఆరు ఖాళీలు ఉంచారు. కానీ ఇప్పుడా పధవుల భర్తీ అంత తేలికగా అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఎందుకంటే ఒక్క రేవంత్ చాయిస్సే కాదు సీనియర్లు కూడా తాము చెప్పిన వారికి పదవులు ఇవ్వాలని హైకమాండ్ వద్దకు సిఫారసులతో వెళ్తున్నారు. గట్టిగా పట్టుబడుతున్నారు. మరో వైపు తాము సీనియర్లమని గుర్తించాల్సిందేనని కొంత మంది తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. కులాలు, మతాలు, జిల్లాల సమీకరణాలు చూసుకుని రేవంత్ రెడ్డి నాలుగైదు పేర్లతో హైకమాండ్ కు రిపోర్టు ఇచ్చారు. కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క కూడా కొన్ని పేర్లను ఇచ్చారని అవన్నీ వేర్వేరుగా ఉండటంతో గందరగోళం ఏర్పడిందని అంటున్నారు.

**పదవుల కోసం పట్టుబడుతున్న రెడ్డి సామాజికవర్గం నేతలు**

రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకోవాలని చూస్తున్నారు. ప్రాంత, సామాజిక న్యాయం చేయాలని అనుకుటున్నారు. మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. కానీ ఖమ్మం జిల్లా నుంచి ఏకంగా ముగ్గురు మంత్రులున్నారు. ఇప్పుడు రేసులో ఉన్న వారి పేర్లు చూస్తే హైదరాబాద్ కు మంత్రి పదవి దక్కడం అనుమానంగా ఉంది. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న మొత్తం ఆరు స్థానాల్లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, దానం నాగేందర్, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేర్లు ఎక్కువగా 6లో ▶

## ఝార్ఖండ్ సీఎంగా
# హేమంత్ సోరేన్

- మనీల్యాండరింగ్ కేసులో హేమంత్ సోరేన్ అరెస్ట్
- సీనియర్ నేత చంపై సోరేన్‌కు సీఎంగా పగ్గాలు
- ఇటీవల బెయిల్ మంజూరు చేసిన రాంచీ హైకోర్టు



**రాంచి (ప్రశ్న న్యూస్)** మనీల్యాండరింగ్ కేసులో అరెస్టయిన జేఎంఎం నేత హేమంత్ సోరెన్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మరోసారి ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టారు. హేమంత్ అరెస్ట్ తర్వాత ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన చంపై సోరెన్ బుధవారం తన పదవికి రాజీనామా చేసి లేఖను గవర్నర్ రాధాకృష్ణన్‌కు అందజేశారు. దీంతో తిరిగి సీఎం కావడానికి హేమంత్ సోరేన్‌కు మార్గం సుగమం అయ్యింది. గవర్నర్‌ను కలిసి ఆయన ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు. 6లో ▶

## బీఆర్ఎస్ ఎక్కడుందో
## టార్చ్‌తో వెదుక్కుంటున్నారు
### - కేసీఆర్ పై రేవంత్ సెటైర్లు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాశ్రీవెతుక్కుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ అనేది ఇప్పుడు గతించిన చరిత్ర అని స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆయన కలిశారు. 6లో ▶

# బడ్జెట్‌లో ఏపీకి నిధులు ఇవ్వండి

– నరేంద్ర మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. వీరిద్దరి సమావేశం దాదాపు నలభై ఐదు నిమిషాల పాటు సాగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఈసందర్భంగా మోదీకి చంద్రబాబు వివరించినట్లు తెలిసింది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రాష్ట్రానికి అధిక నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరినట్లు చెబుతున్నారు. దీంతో పాటు సుదీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలను కూడా పరిష్కరించాలని చంద్రబాబు నాయుడు మోదీని కోరినట్లు తెలిసింది. ఇందుకు నరేంద్ర మోదీ సానుకూలంగానే స్పందించారని తెలిసింది. దీంతో పాటు వచ్చే బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కూడా చంద్రబాబు కోరినట్లు తెలిసింది. బుధవారం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు ఉదయం కేంద్రమంత్రి పియూష్ గోయల్ ను కలిశారు. వివిధ అంశాలపై ఆయన చర్చించారు.అనంతరం కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ ఈస్ట్రన్ బైపాస్, రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు, బెజవాడలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి చంద్రబాబు చర్చించారు. దీనిపై గడ్కరీ సానుకూలంగా స్పందించారని విజయవాడ ఎంపీ, కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. విజయవాడ ఈస్ట్రన్ బైపాస్ రోడ్డుకు గడ్కరీ అనుమతి ఇచ్చారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అలాగే, రాజధాని ఔటర్ రింగ్ 5లో ▶

## ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై
# డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
### - అధికారులకు కీలక ఆదేశాలు

- కృష్ణానది కరకట్టపై గతరాత్రి బస్తాల కొద్దీ ఫైళ్ల దహనం
- ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కు సమాచారం అందించిన టీడీపీ కార్యకర్త
- బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్న పవన్ కల్యాణ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజాగా విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్గం చేయడానికి ఇద్దరు ప్రయత్నం చేయడం వారిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. తమ ప్రభుత్వ ఏర్పాటు జరిగిన తరువాత జరిగిన ఈ ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ యనమల కుదురు కరకట్ట మీద మైనింగ్ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు చెందిన పలు పత్రాలు హార్డ్ డిస్క్ లు, లెటర్ హెడ్స్ మరియు క్యాసెట్స్ వంటి రికార్డులను తగలబెట్టి, 6లో ▶

## నరేంద్ర మోదీతో
# రేవంత్ రెడ్డి భేటీ

- సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క
- రాష్ట్ర విభజన అంశాలు, నిధుల విడుదలపై విజ్ఞప్తులు
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై చర్చ
- తెలంగాణ అభివృద్ధికి సహకారం అందించాలని వినతిపత్రం
- కేంద్రంలో సత్సంబంధాలు కొనసాగిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని ఆ తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేస్తామని కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాలన్నదే తమ ఉద్దేశమంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా తదితర మంత్రులతో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విభజన చట్టంలోని పలు అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని విభజన హామీలను త్వరగా నెరవేర్చటమే కాకుండా రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని రేవంత్ రెడ్డి బృందం కేంద్రానికి విజ్ఞప్తులు చేసింది. ఈ మేరకు మోదీకి, అమిత్ షాకి 6లో ▶

# రియాక్షన్ ఉంటుంది బాబూ

- మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లితో వైఎస్ జగన్ ములాఖత్
- రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై కీలక వ్యాఖ్యలు
- పథకాలపై చంద్రబాబును నిలదీసిన మాజీ సీఎం
- మీ పాపాలు పండుతాయి, అన్నింటికీ బుద్ధి చెబుతాం అన్న జగన్



నెల్లూరు (ప్రశ్న న్యూస్) టీడీపీ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల ధ్వంసం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్ గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై తప్పుడు కేసుల్లో ఇరికించి, అన్యాయంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. ఆయనపై అన్యాయంగా సెక్షన్ 307 6లో ▶

## అధికారం పోయిందని బాధపడటం
# రాజకీయ నాయకుని లక్షణం కాదు



- ప్రజాస్వామ్యంలో అధికారం లేదా ప్రతిపక్ష పాత్ర శాశ్వతం కావన్న కేసీఆర్
- మనకు ప్రజాతీర్పే శిరోధార్యమని, వారు ఏ పాత్రను అప్పగిస్తే దానిని నిర్వర్తించాలని వ్యాఖ్య
- రాజకీయానికి గెలుపోటములతో సంబంధం లేదన్న కేసీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికారం కోల్పోయామని బాధపడటం సరైన రాజకీయ నాయకుని లక్షణం కాదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం లేదా ప్రతిపక్ష పాత్ర శాశ్వతం కాదన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలకు 6లో ▶

## విశ్వవిజేతల
# విజయ యాత్ర

- ముంబైలో అంబరాన్నంటిన సంబురాలు
- అభిమానులతో కిక్కిరిసిన మెరైన్ డ్రైవ్
- వాంఖెడే స్టేడియంలో టీమిండియా ఆటగాళ్లకు ఘనంగా సన్మానం
- రూ.125 కోట్ల చెక్ అందుకున్న టీమిండియా




**ముంబై (ప్రశ్న న్యూస్)** లక్షలాది మంది అభిమానుల జన సందోహం, ఎగురుతున్న త్రివర్ణ పతాకాలు, అభిమానుల జయజయ ధ్వానాల మధ్య టీమిండియాకు ముంబైలో ఘన స్వాగతం లభించింది. చరిత్ర గతంలో ఎన్నడూ చూడని విధంగా విశ్వ విజేతలుగా నిలిచిన రోహిత్ సేనకు భారత అభిమానులు కనీవినీ ఎరుగని స్వాగతం పలికారు. ముంబై వీధులు కిక్కిరిసిన వేళ, ఎక్కడచూసిన అభిమానులే కనిపించిన వేళ, సముద్రమే అసూయ పడేలా జనం తరలివచ్చిన వేళ, భారత క్రికెట్ జట్టుకు ఘన స్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి నేరుగా ముంబై చేరుకున్న టీమిండియా స్టార్లకు చరిత్ర గతంలో చూడని భవిష్యత్తులో చూడబోని స్వాగతం పలికారు అభిమానులు. తర్వాత 6లో ▶

# ప్రైవేట్ బడి... నిండా దోపిడి

## - దోపిడీ నిలయాలుగా ప్రైవేట్ పాఠశాలలు

**- అంగడి సరుకుల్లా ప్రయివేటు పాఠశాలలు**

**ప్రైవేట్ పాఠశాలల దోపిడీ..**

**- పుస్తకాలు, యూనిఫాంల పేరుతో దోపిడి**

**- అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న వైనం**

**- కార్పొరేట్ స్కూళ్ళు.. కళ్ళు చెదిరే ఫీజులు**

**- నిబంధనలకు నీళ్లు%ా% లక్షల వసూళ్లు**

**- చదువు కొనలేక%ా% తల్లిదండ్రుల విలవిల**




**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** నేటి విద్యార్థులే రేపటి పౌరులు.. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేవి పాఠశాలలే' అన్నారు పెద్దలు. కానీ అలాంటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. న్నాయి. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి, జవాబుదారీ



తనాన్ని ప్రదర్శించాల్సిన పాఠశాలల యాజమాన్యాలు నేడు విచ్చలవిడిగా ఫీజులు దోపిడీచేస్తూ, అక్షరవ్యాపారాన్ని కొన సాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహాపాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపూలేకుండా పోతుంది. వీటినినిరోధించాల్సిన విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతర వేస్తున్నారు.

-నిబంధనలను తుంగలో తొక్కుతున్న యాజమాన్యం పాఠశాల, కాలేజీ ఏదైతేనేం చదువుకోవాలంటే భరించని స్థాయిలో ఫీజులు చెల్లించాల్సిందే. అధిక మొత్తంలో ఫీజులు, విరాళాలు, క్యాపిటేషన్ ఫీజులు, టర్మ్ ఫీజులు వంటివి స్వీకరించరాదంటూ ప్రత్యేకంగా ఫీజుల నియంత్రణ చట్టం ఉన్నా, అది కనీస అమలుకు నోచుకోవటం లేదు. అడ్డుకునే వారు, పట్టించుకుని ప్రశ్నించే వారు లేకపోవటంతో రోజురోజుకీ ప్రైవేట్ విద్యా సంస్థల అధిక ఫీ'జులుం'కు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పిల్లలకు చక్కటి భవిష్యత్తును ఇవ్వాలనుకునే తల్లిదండ్రులు, ఉన్న చదువులు చదవాలనుకునే పేద, మధ్య తరగతికి చెందిన పేద విద్యార్థుల కలలు కల్లలుగానే మిగిలిపోతున్నాయి - గూడూరు నియోజకవర్గం లో విద్యా దందా కోరలు చాచింది. రోజురోజుకి విస్తరిస్తున్న కార్పోరేట్ స్కూళ్లు వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నాయి. దోపిడీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ధనదాహం తల్లిదండ్రుల్ని పీల్చి పిప్పిచేస్తోంది. డబ్బే ధ్యేయంగా విద్యా విలువల్ని తుంగలోకి తోస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలపై ప్రజా ప్రశ్న జాతీయ తెలుగు దినపత్రిక చేసిన నిఘాలో మైండ్ బ్లాక్ అయ్యే వాస్తవాలు బయటపడ్డాయి. ఎల్కేజీ అడ్మిషన్లకే లక్షలు వసూలు చేస్తున్నారు. ఈ స్కూళ్లలో కనీస సౌకర్యాలు కూడా ఉండవు. సరైన ప్లేగ్రౌండ్ ఉండదు. పిల్లలు స్కూల్లోనే తినాలి. దీనికి అదనంగా డబ్బులు చెల్లించాలి. ఒక్క ఫీజుతోనే సరిపోదు ఫీల్డ్ ట్రిప్, ప్రాజెక్టు వర్క్, స్పోర్ట్స్, లాబ్స్, లైబ్రరీ అంటూ అదనపు ఫీజులు వసూలు చేస్తారు. వీటికి రసీదులు కూడా ఉండవు. గూడూరు నియోజకవర్గం లోని ప్రముఖ ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ ఈ విధంగా కొనసాగుతోంది.

- గూడూరు నియోజకవర్గం లో కార్పొరేట్ స్కూళ్ళు%ా% కళ్ళు చెదిరే ఫీజులు నిబంధనలకు నీళ్లు.లక్షల వసూళ్లు చదువు కొనలేక.తల్లిదండ్రుల విలవిల విద్యా దందా కోరలు చాచింది. రోజురోజుకి విస్తరిస్తున్న కార్పోరేట్ స్కూళ్లు వసూళ్ల పర్వాన్ని



కొనసాగిస్తున్నాయి. దోపిడీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ధనదాహం తల్లిదండ్రుల్ని పీల్చి పిప్పిచేస్తోంది. డబ్బే ధ్యేయంగా విద్యా విలువల్ని తుంగలోకి తోస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలపై టీవీ9 చేసిన నిఘాలో మైండ్ బ్లాక్ అయ్యే వాస్తవాలు బయటపడ్డాయి. ఎల్కేజీ అడ్మిషన్లకే లక్షలు వసూలు చేస్తున్నారు.

### -సర్కారు ఆదాయానికి గండి..

అనుమతులు తీసుకోని కారణంగా సర్కారు ఆదాయానికి రూ.కోట్లలో గండిపపడడంతో పాటు విద్యార్థులకు సైతం నష్టం వాటిల్లుతోంది. ఆయా పాఠశాలలు ఇచ్చే టీసీలు చెల్లవు. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులు పదో తరగతికి వస్తే పరీక్ష ఫీజు చెల్లించడమూ సాధ్యం కాదు. జిల్లాలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. కొన్ని పాఠశాలల అనుమతి గడువు ముగిసినా.. తిరిగి రెన్యువల్ చేసుకోవడం లేదు. కార్పొరేట్ స్కూళ్లు ఒకచోట అనుమతి తీసుకొని మరో చోట బ్రాంచీలను ఏర్పాటు చేస్తున్నాయి. నిర్మాణంలో ఉన్న స్కూల్ బిల్డింగుల్లో తాత్కాలిక కార్యాలయాలు తెరిచి పేరెంట్స్ వద్ద రూ.లక్షలు వసూలు చేస్తున్నాయి. కొన్ని స్కూళ్లు ఒకటి నుంచి ఏడో తరగతి వరకే అనుమతులు తీసుకుని 8, 9, 10వ తరగతి గదులతో నడిపిస్తున్నాయి. మరికొన్ని స్కూళు సాధారణ స్కూల్ అని అనుమతులు తీసుకుని ఇంటర్నేషనల్, టెక్నో, కాన్సెప్ట్ అని రకరకాల ట్యాగులు తగిలిచ్చి పేరేంట్స్ వద్ద దోపిడీకి పాల్పడుతున్నాయి.

### -విద్యాహక్కు చట్టం ఏం చెబుతున్నది ?

నిబంధనలకు తూట్లు,ఆటస్థలం తప్పని సరి చిన్నారుల చేతికి రసీదిస్తే జరిమానా, జిఒ ఎమ్ఎస్ నెం.42 ప్రకారం ప్రతి పాఠశాల 25శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్యనందించాలి. జిఒ ఎమ్ఎస్ నెం.42 ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రూ.12,000, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10,800 ఫీజుకు మించి వసూలు చేయకూడదు.

### -జాతీయ బాలల హక్కుల కమిషన్ ఏం చెబుతోంది ?

అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ఒక వేళ ప్రారంభించినా ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి..ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి.20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి.రక్షణ, భద్రత, పారిశుధ్యం, పరిశు భ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.భవనానికి ప్రహరీ, గాలి, వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి.చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలిమరుగుదొడ్లు, స్నానాల గదిలో టవల్, సబ్బులు ఉంచి శుభ్రతా చర్యలు పాటించాలి.సిసి టీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి.ప్లే స్కూలు రోజుకు 3 నుంచి 4 గంటల్లోపు మాత్రమే నిర్వహించాలిపిల్లలకు సంబంధించిన ఆట వస్తువులతోనే బోధన ఉండాలి. బొమ్మలు, టీవీలను చూపించి చైతన్య పరచాలి.ప్రథమ చికిత్స కిట్, చిన్న పిల్లలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలి.ప్రవేశపత్రం, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాక్, ఫీజు వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి.ప్లే స్కూలుకు తప్పనిసరిగా ప్లే స్కూలు అనే బోర్డు ఉంచాలి.విద్యాశాఖ ఎప్పటికప్పుడు ప్లే స్కూళ్ల జాబితాను గెజిట్లో ఉంచాలి.మూడేళ్లలోపు చిన్నారులను చేర్పించకూడదు.మూడేళ్లలోపు పిల్లలున్నా, ఫీజులు అధికంగా వసూలు చేసినా వెంటనే గుర్తింపు రద్దు చేయవచ్చు.ప్రవేశాలు పూర్తయిన ఒక నెలలోపు తల్లిదండ్రుల కమిటీని నియమించాలి. ఇందులో 50 శాతం తల్లులు, 25 శాతం ఉపాధ్యాయులు, 25 శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి.ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలు నమోదు చేయాలి.

పిల్లలకు జంక్ ఫుడ్స్‌ను అనుమతించకూడదు. పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఇలాంటివేవి పాటించకుండా ఇస్తారు సారంగా డబ్బే పరమావధిగా దోచుకుంటున్నారు. ఇకనైనా జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రైవేట్ స్కూల్ లపై మెరుపు దాడులు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పోలవరంలో మరోసారి చిరుత కలకలం



పోలవరం(ప్రశ్న న్యూస్ ఏలూరు జిల్లా పోలవరంలో మరోసారి చిరుత కలకలం రేపింది అటవీ శాఖ అధికారి తెలిపిన వివరాల ప్రకారం సున్నాల గండికి చెందిన మడకం పుల్లారావు తన పశు వుల పాకలో కట్టేసిన మేక కనిపించడం లేదని సమీప అటవీ ప్రాంతంలో వెతికారు తల లేకుండా మొండెంతో ఉన్న మేకకళేహరం కనిపించింది. పాదముద్రల ఆధారంగా చిరుత దాడి చేసి చంపినట్లు అధికారులు ధ్రువకరించారు. కొద్ది రోజుల కింద కూడా ఇదే మండలంలో చిరుత మేకను చంపేసిన విషయం తెలిసిందే

## మల్కాజిగిరి ఎమ్మెల్యేకు నిరసన సెగ



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. మౌలాలి ఆర్టీసీ కాలనీలో కొన్ని నెలలుగా మెయిన్ రోడ్ మర్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో స్థానిక ప్జలు ఎమ్మెల్యే ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. అయినా అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకోవడం లేదని ధర్నాకు దిగారు. మెయిన్ రోడ్‌కు రిపేర్లు చేయకుండా అలాగే వదిలేశారని స్థానికులు ఎమ్మెల్యే పై మండిపడ్డారు. స్థానికుల ఇబ్బందులపై ఎమ్మెల్యే పలు మార్లు అధికారులతో చర్చించిన ఫలితం లేకపోయిందని బీఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

### - మైనంపల్లి చొరవతో రోడ్డు నిర్మాణం

చివరికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో ప్రస్తుతం రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ క్రమంలో ప్రారంభమైన రోడ్డు మరమ్మతు పనులను పర్యవేక్షించడానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వెళ్లారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎమ్మెల్యేతో వాగ్వివాదానికి దిగారు. ఇన్ని రోజులు మేం పడుతున్న కష్టాలు పట్టించుకోలేదు గానీ ఇప్పుడు మైనంపల్లి చొరవతో పనులు జరుగుతుంటే చూడ్డానికి వస్తారా అంటూ నిలదీశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు మధ్య తోపులాట జరిగింది. ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

# మట్టిలో మాణిక్యాలు

**త్రిబుల్ ఐటీ సాధించిన జిల్లా పరిషత్ విద్యార్థులు**

**మాయని సుమతి, బోసు శ్రీలత ను సన్మానించిన ఉపాధ్యాయులు**





నిర్మల్ (ప్రశ్న న్యూస్) మట్టిలో మాణిక్యాలు సాధారణమైన కుటుంబంలో పుట్టి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల పెంబిమండలంలో చదివిన విద్యార్థులు అసాధారణమైన ప్రతిభ అబ్రపరిచి త్రిబుల్ ఐటీ బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ సీటు సాధించినారు. వివరాల్లోకి వెళితే విద్యార్థులు మాయని సుమతి, బోసు శ్రీలత నాగపూర్ గ్రామానికి చెందినవారు అలాగే తల్లిదండ్రుల ఆశీస్సులతో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సూచనలతో అసాధ్యమైన దాన్ని సాధ్యమైనదిగా అబ్బురపరిచి తమ ప్రతిభను చాటుకున్నారు. వారిని స్కూల్ బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీమహా నంది అవార్డు ప్రదాతకు ఆత్మీయ సన్మానం: బుర్ర శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీ మహానంది ప్రదాతకు అసోసియేషన్ సభ్యులు మహా సన్మానం చేయడం జరిగింది. ఆర్గనైజ్ చేసిన పూస శివతేజ గంగపుత్ర, ఐల రవీందర్ గౌడ్ అసోసియేషన్ సభ్యులు సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పంపరి భాగ్య లక్ష్మమ్మ గంగపుత్ర స్టేట్ అడ్వైజర్ జానకి అమ్మ స్టేట్ అడ్వైజర్ విలియం సరోజినమ్మ స్టేట్ చీఫ్ అడ్వైజర్ వెంకటస్వామి గౌడ్ స్టేట్ అడ్వైజర్ ఏషాల ఈశ్వర్. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్ శేఖర్ గౌడ్ సప్న శ్యామ్ రావు ముదిరాజ్ రోజి మమతా గౌడ్ గంజి గణేష్ కుక్కునూరి వెంకటేష్ గౌడ్ మహేశ్వరి పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా(ప్రశ్న న్యూస్) కాప్రా మున్సిపల్ కార్యాలయంలో గురువారం డి.సి ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే సమస్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఔట్సోర్సింగ్ డిపార్ట్మెంట్ ని డోర్ టు డోర్ సర్వే చేసి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని పిల్లలకు ముసలివారికి త్వరగా వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని వాటిపై ఆశా వర్కర్లు దృష్టి సారించాలని దీసానిర్దేశం చేశారు. డ్రైనేజీలు నిండితే వెంటనే ఆయ డిపార్ట్మెంట్ వారు ఆ బస్తీలో కానీ కాలనీలో కానీ ఆయా వార్డు కార్పొరేటర్లు వార్డుల వారీగా పనిని విభజించి పరిష్కరించాలని సూచించారు. మ్యాన్ హెూలపై సరిగ్గా మూతలు లేకుంటే వాటిపై సైన్ బోర్డ్ పెట్టాలని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు తక్కువ ఉంటాయని సూచించారు.ఆషాడ మాస బోనాల సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బంది పూర్తిగా దేవాలయాలకే పర్మితం కాకుండా వారి వారి విభాగాలకు నిర్నితంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, హెచ్.బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జిరిపోతుల ప్రభుదాస్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు ,శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు



కాప్రా(ప్రశ్న న్యూస్) అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మహెూన్నత వ్యక్తి అని, దేశానికి సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి అల్లూరి చేసిన పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, నిరుపేదలు, నిరక్షరాస్యులు, అతి తక్కువ యుద్ధ వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న ఘనత అల్లూరి సీతారామరాజు దక్కిందని చెప్పుకొచ్చారు. 27సంవత్సరాల వయసులోనే 1924 మే 7వ తేదీన స్వాతంత్ర ఫలాల కోసం అంతిమ శ్వాస విడిచారు అని గుర్తు చేశారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిషన్లకు కంటిమీద కునుకు లేకుండా గడగడలాడించిన వ్యక్తి అల్లూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, ఉల్లేం బాలరాజు, వసంతరావు, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, గడియారం రామకృష్ణ, నరసింహ గౌడ్, ఆర్కే రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, పూస రమేష్, మధు వర్మ, డీవీఎస్ఎస్ఎన్ రాజు, జయారామరాజు, రామకృష్ణ, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎమ్మెల్యే అకస్మాత్తుగా తనిఖీలు



పోలవరం( ప్రశ్న న్యూస్) పోలవరం మండలం శివ కాశిపురం ప్రభుత్వ గిరిజన బాలిక ఉన్నత ఆశ్రమ పాఠశాలను గురువారం ఎమ్మెల్యే చరి బాలరాజు అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యతను అడిగి తెలుసుకున్నారు నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్ రంగ 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



పోలవరం ( ప్రశ్న న్యూస్) వంగవీటి రంగ అ భిమానుల ఆధ్వర్యంలో పోలవరం మండలంలోని నూతన గూడెంలో వంగవీటి విగ్రహానికి తొలుత అభిమానులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూ అసువులు బాసిన వంగవీటి మోహన్ రంగాను ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేదని. రాష్ట్రంలో ప్రతి ఏడాది ఏదో ఒకచోట ఆయన విగ్రహాలు ఆవిష్కరణ చేస్తూనే ఉన్నారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్న వంగవీటి మోహన్ రంగా చిరస్మరణీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి అనిల్, నంగినీడి వెంకటేష్, పసుపులేటి దుర్గాప్రసాద్, నంగినీడి జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న బొగత జలపాతం

### మంత్రముద్గులవుతున్న పర్యాటకులు



వాజేడు (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ నయ గారగా పేరుగాంచిన బొగత జలపాతం ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండడంతో పాలనురుగాలుగా కిందికి జాల వారుతున్న జలపాత సోయగాలు చూపరులను కనువిందు చేస్తున్నాయి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గడ్ మహారాష్ట్ర ప్రాంతాలకు దగ్గర ఉండడంతో ఔత్సాహిక పర్యాటకులు ప్రతిరోజు వేళల్లో బొగత అందాలు తిలకిస్తూ మంత్రముగ్ధులవుతున్నారు పర్యాటకుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఫారెస్ట్ సిబ్బంది మాత్రం అరకోర సౌకర్యాలతో పర్యాటకులకు అసహనం కలిగిస్తున్నారు నడక ద్వార జలపాతం చేరుకోవలసిన వారి కోసం ఫారెస్ట్ సిబ్బంది ఏర్పాటుచేసిన రైడర్ మధ్యాహ్నం 12 గంటలైనా డ్యూటీకి రాకపోవడంతో పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై రైడర్ ని చరవాణిలో సంప్రదించగా నా ఇష్టం వచ్చినప్పుడు డ్యూటీకి వస్తాను ఏం చేసుకుంటారో చేసుకోమని దురుసుగా ప్రవర్తించటం పలువురు ప్రశ్నిస్తున్నారు జలపాతం అందాలని తిలకించడానికి వస్తున్న పర్యాటకులకు వారికి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైడర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పర్యాటకులకు అందుబాటులో ఉండాల్సింది పోయి డ్యూటీని నెగ్లెట్ చేస్తున్న రైడర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యటకులు కోరుతున్నారు

## జూలై 5న విలోచవరంలో స్యాండ్ ట్యాక్సీ ప్రారంభం.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జూలై 5న ఉదయం 7 గంటల నుంచి ఆన్లైన్ స్యాండ్ ట్యాక్సీ ఇసుక విధానాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం విలోచవరం గ్రామంలోని ఇసుక రీచ్ నుంచి స్యాండ్ టాక్సీ విధానాన్ని మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రారంభిస్తున్నామని, మంథని పరిధిలో ఇసుక అవసరమున్న వినియోగదారులు ఆన్ లైన్ మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని, ఒకరోజు లోపల ఇసుక అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంథనిలో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి వీలులేదని స్యాండ్ ట్యాక్సి ద్వారా మాత్రమే ఇసుక పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గూడూరులో విద్యా సంస్థల బంద్ సక్సెస్

## కేంద్ర ప్రభుత్వ విధానాలతో విద్యా వ్యవస్థ నిర్వీర్యం
## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్ ధ్వజం




నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యూ, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త కేజీ నుండి పీజీ విద్యా సంస్థల బంద్ గూడూరులో గురువారం సూపర్ సక్సెస్ అయింది. పట్టణంలో ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థి సంఘాల నాయకులు మూసివేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యలతో దేశంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విద్యా విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా నీట్ పరీక్షల నిర్వహణలో అవినీతి చోటు చేసుకోవడం దారుణమన్నారు.

ఎన్టీఏ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్య అణిచివేత చర్యలు ఆపాలన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలన్నారు. నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఆయా డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, సుజిత్, పవన్, మనోజ్, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

## - విద్యా కమిటీ చైర్మన్ సగుటూరు మల్లికార్జున్ - విద్యార్థులకు పుస్తకాల పంపిణీ





ఓజిలి (ప్రశ్న న్యూస్) విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం అని విద్యార్థులు బాగా చదువుకోవాలని, అప్పుడే వారికి ఉజ్వల భవిషత్తు ఉంటుందని విద్యా కమిటీ చైర్మన్ సగుటూరు మల్లికార్జున్ అన్నారు. ఓజిలి మండలం లోని అత్తివరం ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా కమిటీ చైర్మన్ సగుటూరు మల్లికార్జున్ , ప్రధానోపాధ్యాయురాలు శోభనకుమారి,చేతుల మీదుగా గురువారం విద్యార్థిని , విద్యార్థులకు విద్యార్థినులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు,స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూసమాజంలోవిద్యఉంటేనేఉజ్వలభవిష్యత్తుఆధారపడిఉంటుందనిచదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమనిఆయన అన్నారు.తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో చొరవ చూపి పిల్లలందరూ పాఠశాలకు వెళ్లే విధంగా శ్రద్ధ చూపాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరాస్వామి, చక్రపాణి, వాసుదేవ్ , వెంకట రమణయ్య,బాలాజీ, లక్ష్మీ ప్రసన్న, శ్రీలక్ష్మి, రేవతి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది కొరత




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని పేషెంట్లు వాపోతున్నారు. గంటల తరబడి వృద్ధులు,గర్భవతులు, క్యూ లైన్లో నిల్చొని ఓపీ తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు.ఏదైనా సమాచారం అడిగితే చెప్పేవారు లేరని వాపోయారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే ఈ ప్రభుత్వాసుపత్రి పేరుకే పెద్దది పలుసార్లు డిఎంహెచ్వో దృష్టికి వచ్చిన మారని తతంగం అయినా సిబ్బంది లేకపోవడం ఏంటని పేషెంట్లు ప్రశ్నిస్తున్నారు.ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పేషెంట్లు డిమాండ్ చేస్తున్నారు.

## మియాపూర్ లో హుక్కా సెంటర్ల పై పోలీసుల దాడులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రంగారెడ్డి జిల్లా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో భారీగా హుక్కా పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హఫీజ్ పేట్ లక్కీ హుక్కా సెంటర్ లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. హుక్కా విడిభాగాలు అమ్ముతున్న వ్యక్తినీ గుర్తించారు.ఈ దాడుల్లో 250కి పైగా హుక్కా ఫ్లేవర్స్,150కి పైగా హుక్కా పైపులు సీజ్ సీజ్ చేశారు.హుక్కా సెంటర్ యజమానిని కూడా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గుడ్ రాజిరెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచర్జ్ రాజి రెడ్డి ఈ సంధర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పల్లు గ్రామాలకు కొత్త బస్ సౌకర్యం కల్పించాలి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశా పెట్టే ఎలక్ట్రికల్ బస్సులు నర్సాపూర్ డిపోకు కేటాయించాలని, రాష్ట్రంలోని ఆధ్యాత్మిక దేవాలయలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నూతనంగా ఏర్పడిన మండలకు గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలు విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీలను మంజూరు చేయాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,సుధాకర్ గౌడ్,మల్లేష్ ,ప్రముఖ సంఘసేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, వెంకటరామిరెడ్డి,రాజు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ అవినీతికి శతకోటి వందనాలు

## - అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలపై పత్తా లేని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- కొత్త కమిషనర్ వచ్చిన లెక్కచేయని టౌన్ ప్లానింగ్ అధికారులు
- వీళ్ల అవినీతి ముందు విజిలెన్స్ ఏసీబీ తలొగ్గాల్సిందేనా.?
- మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో ఇంత అవినీతి జరుగుతుంటే ఉన్నత అధికారులు నిద్రావస్థలోనైనా



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అక్రమాల ముందు ఉన్నత అధికారులు సైతం తలదించవలసింది ఎందుకో తెలియదు కానీ ఇక్కడ ఎంత అవినీతి చేసినా ఉన్నత అధికారులు మాత్రం మానవ వహించడం వెనక వాళ్ళ హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్కాజ్గిర సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ ముందు ఎలాంటి ఉన్నత అధికారి అయిన మౌనం వహించాల్సిందే ఎందుకో తెలియదు కానీ ఈ అధికారులు చేసే అవినీతి అక్రమాలను ప్రశ్నించే దమ్ము ధైర్యం స్థానిక ప్రజాప్రతినిధులకు ఉన్నత అధికారులకు లేకపోవడంతో వీళ్ళు ఆడిందే ఆట పాడిందే పాట చేసింది డ్యాన్స్ గా మారిపోయింది. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో వినాయక నగర్, మౌలాలి, వివిధ కాలనీలలో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నా యి. వీటిని అడ్డుకట్ట వేసే వారే లేకుండాపోయారు. సరికదా అక్రమ నిర్మా ణాలు నియంత్రించాల్సిన అధికారులు, సిబ్బంది తమ చేతివాటం చూపి స్తూ అందినంత దండుకుంటూ జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతున్నారు. తమ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేప డతామంటూ అధికారులు పైకి హెచ్చరికలు జారీ చేస్తున్నా అవినీతిపై రాతలు అన్న చ ం ద ం గ వింగిలిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలను ఆరంభంలోనే అడ్డుకట్ట వేయకుండా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికా రులు, చైన్ మెన్లు సంబంధిత యజమానులతో కుమ్మక్కు కావడం వల్లే ఇక్కడ అక్రమ నిర్మాణాలు ఊపందుకుంటున్నాయని స్థానికులు ఆరోపి స్తున్నారు. అక్రమ కట్టడాలను పర్యవేక్షించి నియంత్రణ చేయాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తమ సొంత సంపాదనకే ప్రాధాన్యత ఇస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఎక్కడైనా నియ మ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మా ణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ అంటున్నారు కానీ ఆయనే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వసూళ్లపై ఇప్పటికే అధికారులు సిబ్బంది తిమింగలాలుగా మారారని ఒక్కసారి ఏసీబీ దాడులు చేస్తే ఈ అధికారుల బండారం పూర్తిగా బయటపడుతుందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిని కట్టడి చేస్తారో లేక వదిలేస్తారో వేచి చూడాలి.















# పోలీసుల అదుపులో అగంతకుడు

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఓ ఇంట్లో చొరపడ్డ వ్యక్తిని మేడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బోడుప్పల్ ప్రశాంత్ నగర్ లో ఒంటిపై బట్టలు లేకుండా వచ్చి ఇంట్లో చొరపడ్డాడు ఆ ఇంటి యజమాని సీసీ కెమెరాలను స్క్రీన్ పై చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంతకు ఆ వ్యక్తి ఎవరు ఎందుకు ఇంట్లోకి చొరబడ్డాడు దొంగతనానికి వచ్చాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బుధవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన మొత్తం ఇంటి యజమాను ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి..

## మాజీ ఎంపి నామా నివాసం,కార్యాలయంలో

# పోలీసులు సోదాలు

**హైదరాబాద్** బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్రావు ఇల్లు, కార్యాలయంలో సోదాలు కలకలం రేపాయి. జూబ్లీహిల్స్లోని నామా ఇంట్లో కోల్కత్తా పోలీసుల సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయనకు చెందిన మధుకాన్ గ్రూప్లో తనిఖీలు చేపట్టారు. కాగా మధుకాన్ గ్రూప్పై 2022లో కోల్కత్తాలోని బౌనగర్లో చీటింగ్ కేసు నమోదవడం గమనార్హం.

# ముగ్గురు డ్రగ్ పెడ్లర్స్ అరెస్టు

**సికింద్రాబాద్** ఖార్ఖాన పోలీసులతో కలిసి ఆంటీ నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వాడుతున్నారన్న సమాచారంతో కాలేజ్ విద్యార్థులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. వారిచ్చిన రి సమాచారంతో ముగ్గురు పెడ్లార్స్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్త్ జోన్ డిసిపి రేష్మి పెరుమాళ్ తెలిపారు.అంటీ నార్కోటిక్ బ్యూరో డీసీపీ రాజ్ చైతన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ధ్యేయం. డ్రగ్స్ సరఫరా చేయడమే కాదు వాడడం కూడా నేరమే. డ్రగ్స్ కు బానిసలైన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకు రావడం కోసం ప్రయత్నం. దీనిలో ప్రతి ఒక్క పౌరుడి సహకారం అవసరం. తమ విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే కలశాల యాజమాన్యాలు కూడా బాధ్యులు అవుతారు. వారి కాలశాల విద్యార్థులు వాటికి అలవాటు పడుతుంటే వారు ఏమి చేస్తున్నారనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా చూడాలి. మీకు ఎటువంటి సమాచారం ఉన్న మాకు సమాచారం ఇవ్వండి. విద్యా సంస్థలు అన్ని కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కలశాలలో ఇవ్వి దొరికితే కలశాల పై చర్యలతో పాటు గుర్తింపు కూడా రద్దు చేస్తాము. ప్రజలలో చైతన్యం తీసుకు రావడం కోసం చిత్రం కూడా తీయనున్నాము. డ్రగ్స్ పై అందరం కలసి యుద్ధం చేద్దామని అన్నారు

# ఉప్పల్‌లో అక్రమ కట్టడాల కూల్చివేతలు





**మేడ్చల్** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎఫెక్ట్ తో ఉప్పల్ సర్కిల్ 2 లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభం అయ్యాయి. ఉప్పల్ జీహెచ్ ఎంసీ లో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ పై ఎమ్మెల్యే గరంగరంఅయిన విషయం తెలిసిందే.దాంతో గురువారం నాడు అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ఉక్కుపాదం మోపారు. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లోని అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసారు. టౌన్ ప్లానింగ్ అధికారి పై విమర్శలకు గానూ రేపటి నుండి ఉప్పల్ బాగాయత్ లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. .

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని మధు శివాని(12) నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసింది.మధ్యాహ్నం 12:30 గంటలకు నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకొని తాగినట్లు విద్యార్థిని తెలిపింది. ఛాతిలోనొప్పి మేడం అన్నా విద్యార్థిని మాటలు కస్తురి బా సిబ్బందిపట్టించకోలేదు. విద్యార్థిని నిర్లక్ష్యం వహించారు. మధ్యాహ్నం12గంటలకు తాగితే సాయంత్రం 3 గంటలకు ఆసుపత్రికి పంపారు. ముక్కులో నుంచి రక్తం వచ్చాక స్పందించి కుటుంబ సభ్యులను పిలిచి ఆసుపత్రికి పంపించారని బాధితురాలు తెలిపింది. ముందుగా కుల్కచర్ల లో ప్రథమ చికిత్స అందించి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చినట్లు కుటుంబ సబ్యులు తెలిపారు..హాస్టల్లో ఉండడం ఇష్టం లేక ఆత్మహత్యాయత్నం చేసిదంటుంన్నరు కస్తూరిబా పాఠశాల ఇంచార్జి వార్డన్ భాగ్యమ్మ.

# మాజీ ఎమ్మెల్యేకు ముందస్తు బెయిల్ నిరాకరణ

**పల్నాడు** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యేకు కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి గుంటూరు జిల్లా కోర్టు మందస్తు బెయిల్ నిరాకరించింది. ఎన్నికల విషయంలో నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్ వద్ద మంగళవారం నాడు ఒక వివాదం నెలకొంది. ఈ ఘటనలో గోపిరెడ్డిపై రెండో పట్టణ పీఎస్లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా కోర్టులో పిటిషన్ వేశారు

# బడ్జెట్‌లో ఏపీకి నిధులు ఇవ్వండి

రోడ్డుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. బెజవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు కూడా ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. వీటికి సంబంధించి తగిన ఉత్తర్వులు త్వరలోనే వెలువరిస్తామని హామీ ఇచ్చారని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. అమరావతికి ఔటర్, ఇన్నర్ రింగ్‌రోడ్లు నిర్మించాలని టీడీపీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది ఈ రెండింటినీ పూర్తిగా కేంద్ర నిధులతోనే చేపట్టనున్నారు. సంబంధిత ప్రాజెక్టులను ఆమోదించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ ప్రతిపాదనలు అందజేశారు. ఢిల్లీ వెళ్లడానికి ముందు రెండు రోజుల పాటు సెక్రటేరియట్‌లో ఇదే అంశంపై రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, నేషనల్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ రామచంద్ర, ఇతర శాఖల అధికారులతో సీఎం చర్చించారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులూం

- అటకెక్కిన జీవో ఎంఎస్ నెంబర్..1
- ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారడం లేదు.
- టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు సెలవులు లేవు ఆదివారాలు సైతం పాఠశాలకు రావాల్సిందే
- వేతనాలు పెంచరు.వేతనానికి తగ్గ పిఎఫ్,ఈఎస్ఐ ఇవ్వరు



**కరీంనగర్** విద్యా సంవత్సరం ఆరంభం కాగానే పిల్లలు ఆటా, పాటలకు స్వస్తి చెప్పి ఇక బడికి పయనం. ప్రయివేటు స్కూళ్ల విద్యార్థులకు పుస్తకాల మోత. తల్లిదండ్రులకు ఫీజుల వాత. ఫీజుల వడ్డింపులు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా అంటే లేదనేచెప్పాలి. బోధన బోధనేతర సిబ్బంది ఆదివారాలు సైతం పాఠశాలకు రావాల్సిందే ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలకు రావాల్సిందే నిబంధనల ప్రకారం వారికి ఇవ్వవలసిన సెలవులను ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇవ్వకుండా నరకయాతనకు గురిచేస్తున్నారు. ఉపాధ్యాయులకు విశ్రాంతి లేక అనేక రోగాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారు. మా గోడును పట్టించుకునే వారు లేరా అని ఆవేదనకు గురవుతున్నామన్నారు. యాజమాన్యాలు పైగా ఏప్రిల్, మే, జూన్ వచ్చిందంటే చాలు ప్రయివేటు విద్యాసంస్థల ప్రకటనల జోరు. పట్టణాల్లో ఎటు వైపు తలెత్తి చూసినా విద్యా సంస్థల హోర్డింగులే. 'మాది స్టేట్ ర్యాంక్ అంటే మాది స్టేట్ ర్యాంక్' అని, మాకు ఇన్ని ర్యాంక్‌లు అన్ని ర్యాంక్‌లని ప్రచార హోరు తప్ప ఏఒక్క విద్యా సంస్థ తమ సంస్థలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత? ర్యాంకుల స్థాయి ఎంతనేది ఎవరికీ తెలియదు. దీన్ని కూడా విద్యాశాఖ నియంత్రించడం లేదంటే ఏమనుకోవాలి? పాఠశాల విద్యకు, నిర్దిష్టమైన ఫీజు విధానం లేదు. విద్యారంగ నిపుణులు, విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్స్ ఒత్తిడితో ప్రయివేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ విధివిధానాలపై వేసిన తిరుమలరావు కమిటీ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం బయట పెట్టలేదు. ఆయా విద్యా సంస్థలు ఇప్పటికే వసూలు చేస్తున్న ఫీజులు ఏ స్థాయిలో ఉన్నాయి. వాటికి ఉన్న ప్రమాణాలు ఏమిటి? ఇప్పటికే అసాధారణంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలలో ఫీజు తగ్గింపు చర్యలు తీసుకుంటారా లేదా అనే అంశాలు వెల్లడి కాలేదు. పాఠశాల విద్యలో ప్రయివేటు విద్యా సంస్థలు ఫీజు స్ట్రక్చర్ ఎలా ఉండాలో ఉన్నంతలో శాస్త్రీయం గా విద్యాశాఖ జీఓ నెం.1లో స్పష్టంగా పేర్కొంది. ఈ జీఓను అమలు చేయకుండా తెలంగాణ సర్కార్ కాలయాపన చేస్తున్నది. విద్యాశాఖ జీఓ ఎంఎస్ నెంబర్1, మెమో నెంబర్.6986/ఎస్ఈ జెన్./2023, తేదీ: 31.08.2023 ప్రకారం విద్యా సంస్థలోని ప్రతీ బ్రాంచ్‌లో పాలకవర్గం ఏర్పడాలి. 8 మందితో కూడిన పాలకవర్గంలో విద్యా సంస్థ చైర్మన్ అధ్యక్షులుగా, విద్యాసంస్థ సెక్రెటరీ/ కరస్పాండెంట్ మేనేజర్ గా, ప్రిన్సిపాల్/ హెడ్మాస్టర్, బోధన సిబ్బంది వారిలో ఎంచుకున్న ప్రతినిధి ఒకరు, పేరెంట్-టీచర్స్ కమిటీ నుండి ఒకరు విద్యార్థుల తల్లిదండ్రులలో నుండి జిల్లా విద్యాధికారిచే నియమించబడిన చదువుకున్న తల్లి ఒకరు ఉండాలి. పాలకవర్గం సంవత్సరంలో కనీసం మూడు సార్లు సమావేశం కావాలి. మొదటి సమావేశం విద్యా సంవత్సరం ప్రారంభమైన వారం రోజుల్లో జరగాలి. పాలకవర్గమే ఫీజులు నిర్ణయించాలి. ఫీజులు నిర్ణయించేటప్పుడు బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలు, సౌకర్యాలు, స్కూలు నిర్వహణ ఖర్చులు, స్కూలు అభివృద్ధి ఖర్చులను పరిగణంలో ఉంచుకొని ఫీజుల స్ట్రక్చర్ తయారు చేయాలని ఉన్నప్పటికీ దీనిపై నిర్దిష్టమైన కార్యచరణ రూపుదాల్చింది లేదు. జిల్లా కలెక్టర్ లేదా తాను సిఫార్సు చేసిన అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా ఆడిట్ అధికారులతో కూడిన డిస్ట్రిక్ ఫీజు రెగ్యులేషన్ కమిటీ (డీఎఫ్ఆర్‌సీ) స్కూల్ గవర్నింగ్‌బాడి ప్రతిపాదించిన ఫీజు స్ట్రక్చర్‌ను, తల్లిదండ్రులు విన్నపాన్ని పరిగణలోకి తీసుకోని ఫీజులను ఫైనల్ చేయాలి. డీఎఫ్ఆర్‌సీ నిర్ణయించిన ఫీజులనే ప్రతి ప్రయివేటు స్కూల్ యాజమాన్యం వసూలు చేయాలి. విద్యా సంస్థ ప్రతి బ్రాంచ్‌కు సంబందించిన ఆర్థిక లావాదేవీలు నిర్దేశిత ఫారంలో సంబందిత విద్యాధికారికి ఇవ్వాలి. సెప్టెంబర్ 30 చివరి గడువుగా ప్రతీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ స్టేట్‌మెంట్ చార్టర్డ్ అకౌటేంట్ చేత ఆడిట్ చేసిన రిపోర్ట్‌ను విద్యాధికారికి ఇవ్వాలి. ఇది ఏ ఒక్క విద్యాసంస్థలోనూ అమలవ్వడం లేదు. బోధనా, బోధనేతర సిబ్బందిని "స్టాఫ్ సెలక్షన్ కమిటీ" ద్వారా నియమించాలి. పోస్టుల వివరాలు సర్క్యులేషన్ అధికంగా ఉన్న కనీసం రెండు తెలుగు దినపత్రికలలో ప్రకటనలివ్వాలి. పోస్టుల భర్తీకి సంబంధిత విద్యాధికారి అనుమతి తీసు కోవాలి. ఇవేవీ ఆచరణలో అమలు కావడం లేదు. ఫీజుల వసూలు, మౌలిక వసతుల కల్పనా తదితర అంశాలపై జీఓలో పేర్కొన్న విధంగా అమలు చేయాలనీ, అందుకు జిల్లా విద్యాధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యా శాఖ మెమో.నం.6986/ఎస్ఈ.జెన్./2023, తేదీ: 31.08.2023 ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజులలో 50శాతం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌నకు వేతనాలు చెల్లించాలి. 15శాతం ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితరాలకు వినియోగించాలి. బిల్డింగ్ రెంట్, కరెంటు, వాటర్ బిల్లులు, లైబ్రరీ బుక్స్, ల్యాబ్, కెమికల్స్, ఆడిట్, ఆఫీసు తదితర నిర్వహణ ఖర్చులకు 15శాతం మాత్రమే వినియోగించాలి. మరొక 15శాతం స్కూల్ అభివృద్ధికి అదనపు రూమ్‌ల నిర్మాణం, ల్యాండ్ కొనుగోలు, కొత్త కోర్సులు, సెక్షన్స్ కోసం వినియోగించుకునే వీలుంది. స్కూల్ యజమాన్యం 5శాతం మాత్రమే లాభాలు తీసుకోవాలి. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రస్తుతం ఉన్న వేతనాలను పెంచడానికి అవకాశం ఉన్నది. ఇంత తీవ్రంగా ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు దోపిడి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ:- ఫీజులో 15% తో రూ.31లక్షల 50 వేల పీఎఫ్, బోనస్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు చెల్లించాలి. కానీ ఒక అంచనా ప్రకారం 30 నుండి 35శాతం మాత్రమే వేతనాలు, సౌకర్యాల కోసం చెల్లిస్తున్నారు. సంవత్సరంలో 12నెలలకు వేతనాలు చెల్లించ వలసి ఉండగా, చాలా యాజమాన్యాలు పది నెలలకు మాత్రమే వేతనాలు ఇస్తున్నాయి.ఫీజులలో స్కూల్ యజమాన్యం 5శాతం మాత్రమే లాభాలు పొందాలి. కానీ కొన్ని స్కూల్ యాజమాన్యాలు ప్రతీ సంవత్సరం 30 నుండి 40శాతం లాభాలు గడిస్తూ విద్యాసంస్థల యాజమాన్యం తెలంగాణ వ్యాప్తంగా 50 నుండి 60 బ్రాంచీలు ప్రారంభించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.ట్యూషన్ ఫీజు సంవత్సరానికి లక్ష, ఆపైన వసూలు చేస్తున్న రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, వ్యాన్ ఫీజు, యూనిఫాం, షూస్, పుస్తకాల ఖర్చులు తడిసి మోపెడవు తున్నాయి. ఎంత ఎక్కువ డబ్బులు స్కూల్ ఫీజులకు చెల్లిస్తే అంత గొప్ప చదువును తమ పిల్లలకు చదివిస్తున్నట్లు భావిస్తున్న మధ్య తరగత మనస్తత్వాన్ని విద్యాసంస్థలు బాగా సొమ్ము చేసుకుంటున్నాయి. విద్యను మంచి లాభసాటి వ్యాపారంగా భావిస్తున్న పలు సంస్థలు క్వాలిఫైడ్ టీచర్స్ ను నియమించడం లేదు. మరి కొన్ని సంస్థలు తమ ఫ్యాకల్టీకి లక్షల్లో వేతనం ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నాయి. విద్యారంగ నిపుణులు, ప్రభుత్వ శాఖలు నిర్దేశించిన కాలిఫైడ్ ఫ్యాకల్టీ కావాలి కానీ, లక్షల్లో వేతనం ఇస్తే మాత్రం విద్యార్థులకు అదనంగా బోధించేదే ముంటుంది? బోధన పద్ధతితోపాటు విద్యార్థుల గ్రహణశక్తి చాలా ముఖ్యమైనదని నిపుణులు చెబుతున్నారు. గ్రహణశక్తి పెంపొంద డానికి ఆహారం, ఆరోగ్యం, గాలి, వెలుతురు, శబ్దం, పరిసరాల తోపాటు సామాజిక ప్రభావం కూడా ఉంటుంది. ఇవేమీ మార్చకుండా భవి భారత పౌరులను యంత్రాలు గా మార్చడం వలన ప్రయోజనం శూన్యం. హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలు పోరాటాలు చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన విద్యా సంస్థలలో ఫీజులను పెంచకుండా నిరోధించే ప్రయత్నం కూడా చేశారు. అందరూ ఆదిశగా ఆలోచించి అడుగేస్తే విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణపై ప్రభుత్వంపై ఒత్తిగి పెరిగే అవకాశం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# పీసీసీ చీఫ్, కేబినెట్ విస్తరణపైవెనుకడుగు

వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్క మల్ రెడ్డి మాత్రమే గెలిచారు. తనకు చాన్సివ్వాల్సిందేనని ఆయన పట్టుబడుతున్నారు. ఎంపీగా ఓడిపోతే మంత్రి పదవి ఆఫర్ తో దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఇప్పుడు ఒత్తిడి తెస్తున్న వారందరికీ చాన్సిస్తే రెడ్డి సామాజికవర్గ కేబినెట్ అవుతుంది, ఇప్పటికే సీఎంతో కలిపి నలుగురు ఉన్నారు. మొత్తం ఏడెనిమిది మంది మంత్రులు రెడ్డి సామాజికవర్గం వారే ఉంటే సామాజిక సమతూకం దెబ్బతింటుంది. ఇక ముస్లిం వర్గానికి ఓ బెర్త్ ఇవ్వాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో వారు ఏకపక్షంగా మద్దతుగా నిలిచారు. ఓ వైపు ఈ సమీకరణాలు మరో వైపు నేతల ఒత్తిడితో అసలు ఎవరెవరికి సీటు ఇవ్వాలన్నది తేల్చుకోలేకపోతున్నారు.

### ప్రకటన చేసేసిన దామోదర రాజనర్సింహ

మరో వైపు దామోదర రాజనర్సింహ రెండు పేర్లు ప్రకటించేశారు. సీతక్కకు డిప్యూటీ సీఎం ఇస్తారని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ లో అలజడి రేగింది. అసలు ఓ మంత్రికి సంబంధం లేని కేబినెట్ విస్తరణపై ఆయన ప్రకటన చేయడమే ఇక్కడ అసలు టాపిక్. కాంగ్రెస్ లో అంతేనని పార్టీ నేతలు సర్దుకుపోతున్నారు. ఇక నామినేటెడ్ పోస్టుల వ్యవహారం తేలడం లేదు. ఎన్నికలకు ముందు కొంత మందికి నామినేటెడ్ పోస్టులు ప్రకటించారు. ఇప్పటికీ జీవో రిలీజ్ చేయలేదు. వాటికే అధికారిక హోదా ఇవ్వకపోతే కొత్తవి ఎప్పుడు భర్తీ చేస్తారోనని కాంగ్రెస్ క్యాడర్ టెన్షన్ పడుతోంది. అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నాయి కానీ కష్టపడిన దానికి ఫలం మాత్రం దక్కడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు ఫీలవుతున్నారు. ఇవేమీ పట్టించుకోని నేతలు ఎవరికి వారు సర్కస్ ఫీట్లు చేస్తూ పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఇప్పుడు ఇవన్నీ జరిగే పనులు కాదని హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చి ప్రస్తుతానికి కసరత్తు ఆపేసి అందరూ వెళ్లిపోవాలనిసలహా ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

### మళ్లీ బడ్జెట్ తర్వాతే కాంగ్రెస్ మార్క్ రాజకీయం

పీసీసీ చీఫ్ పోస్టుతో పాటు మంత్రి పదవుల భర్తీని కూడా కొంతకాలం ఆపాలని హైకమాండ్ నిర్ణయంచడంతో రేవంత్ రెడ్డి ఇక పాలనపై దృష్టి పెట్టనున్నారు. ఈ నెలలో ఆయన పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టాల్సి ఉంది. అందులో రుణమాఫీకి నిధులతో పాటు అనేక పథకాలు అమలు చేస్తామని నమ్మకం కలిగించే విధంగా నిధులు కేటాయించాల్సి ఉంది. ముందు ఈ గండాన్ని గట్టెక్కాలని పాలనను దారిలో పెట్టుకోవాలని హైకమాండ్ సూచనలను పాటించేందుకు రేవంత్ రెడీ అయ్యారు. అంతిమంగా కాంగ్రెస్ పార్టీలో ఇంతే అని ఆ పార్టీ నేతలు సర్దుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరేన్

ఇందుకు సంబంధించిన మద్దతు లేఖను గవర్నర్‌కు సమర్పించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు సోరేన్‌ను గవర్నర్ ఆహ్వానించారు. దీంతో గురువారం రాజ్‌భవన్‌లో జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరేన్‌తో సీఎంగా ప్రమాణస్వీకారం చేయించారు గవర్నర్ రాధాకృష్ణన్. అంతకు ముందు జేఎంఎం పార్టీ వర్గాలు కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం జులై 7న ఉంటుందని తెలిపాయి. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సుప్రియో భట్టాచార్య వెల్లడించారు. కానీ, అనూహ్యంగా గురువారమే ఆయనతో ప్రమాణస్వీకారం చేయించడం చెప్పుకోదగ్గ పరిణామం. బుధవారం గవర్నర్‌ను కలిసిన అనంతరం రాజ్‌భవన్ వెలుపల చంపై సోరెన్ మాట్లాడుతూ జేఎంఎం నేతృత్వంలోని కూటమి నిర్ణయం మేరకు తాను సీఎం పదవికి రాజీనామా చేశానని తెలిపారు. ఇక, గనుల కేటాయింపుల్లో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరేన్‌పై ఈడీ కేసు నమోదు చేసి జనవరి 31న అరెస్టు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ముందే హేమంత్ సీఎం పదవి నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ ఝార?ండ్ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా, రాంచీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఐదు నెలల తర్వాత హేమంత్ బిర్సాముండా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో బుధవారం ఉదయం జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి ఎమ్మెల్యేలంతా చంపయీ సోరెన్ నివాసంలో సమావేశమై హేమంత్ సోరెన్‌ను శాసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. కాగా, త్వరలోనే ఝార?ండ్ శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబరు చివరిలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కూటమి పైచేయి సాధించింది. మొత్తం 14 పార్లమెంట్ స్థానాలకు గానూ ఎన్డీయే 9 సీట్లలో విజయం సాధించింది. ఇండియా కూటమి 5 స్థానాలకే పరిమితమయ్యింది. అయితే, అసెంబ్లీ ఉప-ఎన్నికల్లో మాత్రం జేఎంఎం గెలుపొందింది. హేమంత్ సోరేన్ భార్య కల్పన గాండే స్థానంలో విజయం సాధించారు. ఇదిలా ఉండగా హేమంత్ సోరెన్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ రాంచీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని ఈడీ నిర్ణయించింది. రేపే మాపో ఈ తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఈడీ ఆశ్రయించి బెయిల్ రద్దు చేయాలని కోరే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్

ధ్వంసం చేసిన ఘటనపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్ధం అయిన ఫైల్స్ , రిపోర్టుల వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతే కాదు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫీసుల్లో రికార్డుల భద్రత కోసం ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నారో చెప్పాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పీసీబీ కార్యాలయంలో రికార్డులు బయటకు ఎలా వెళ్ళాయో కూడా ఆరా తియ్యాలన్నారు. ఇదిలా ఉంటే విజయవాడలో బుధవారం రాత్రి ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా పవన్ కళ్యాణ్ దీనిపై అధికారులపై సీరియస్ అయ్యారు.

### అసలేం జరిగిందంటే.?

కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని పెదపులిపాక వద్ద నిర్మానుష్యం ప్రదేశంలో బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో కారులో వచ్చిన దుండగులు కరకట్టపై బస్తాల్లోని దస్త్రాలను తగలబెట్టడం మొదలుపెట్టారు. ఈ వాహనంపై ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ఉంది. అక్కడే ఉన్న స్థానికులు ఏం తగలబెడుతున్నారని ప్రశ్నించారు. అవి ప్రభుత్వ దస్త్రాలని గుర్తించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాటిపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫొటోలు ఉండటంతో ఆ దస్త్రాలు తీసుకొచ్చిన కారు డ్రైవర్‌ను వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అవన్నీ పొల్యుషన్ కంట్రోల్ బోర్డుకు సంబంధించిన దస్త్రాలని డ్రైవర్ తెలిపాడు. అటుగా వెళ్తున్న ఓ టీడీపీ కార్యకర్త దీన్ని గమనించి దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పీసీబీ మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ చిత్రాలు ఉండడంతో వెంటనే విషయాన్ని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ నేతలకు సమాచారం ఇచ్చారు.
కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థలకు చెందిన బస్తాల కొద్దీ దస్త్రాలను దగ్ధం చేశారు. వీటిల్లో కొన్ని హార్డ్ డిస్కులు, సీఎంవోకు చెందిన పత్రాలు సైతం ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

పరారయ్యేందుకు యత్నించగా పట్టుకున్న డ్రైవర్ నాగరాజును గట్టిగా నిలదీయడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ సమీర్‌శర్మ సూచనలతోనే ఈ ఫైళ్లు తగులబెట్టినట్లు అంగీకరించాడు. అయితే, దగ్ధం చేసిన ఫైళ్లలో కీలక సమాచారం ఉందని టీడీపీ నేతలు చెబుతున్నారు. గతంలో పెద్దిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో విలువైన ఖనిజ సంపద దోపిడీకి గురైందని విమర్శించారు. ఇసుక తవ్వకాలపై సీఎం సమీక్ష నిర్వహించిన మరుసటి రోజే కీలక దస్త్రాలు తగులబెట్టడం అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు.

### వారి పాత్రపై చర్చ

మరోవైపు, దస్త్రాల దహనం ఘటనకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ, ఓఎస్డీ రామారావు పాత్ర ఉందంటూ ఎక్సైజ్ శాఖ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ఓఎస్డీ రామారావును విచారణకు పిలిచారు. ఎక్సైజ్ శాఖలో రామారావు సుదీర్ఘకాలం పని చేశారు.

కొత్త ప్రభుత్వంలో ముఖ్యులకు తాను ఓఎస్డీగా వెళ్తున్నట్లు కొంతకాలంగా ఆయన అందరితో చెప్పుకొంటున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ సహా మరికొందరు మంత్రులకు తాను సన్నిహితుడినని ప్రచారం చేసుకుంటున్నట్లు అంతటా చర్చ సాగుతోంది. ఎక్సైజ్ శాఖలో ఉద్యోగుల బదిలీలు, ఆర్వోఆర్ విషయాల్లో అక్రమాలకు తెర లేపారనే ఆరోపణలు ఉన్నాయి.

# విశ్వవిజేతల విజయ యాత్ర

వాంఖడే స్టేడియంలో క్రికెటర్లు, అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. మైదానం చుట్టూ తిరిగిన ఆటగాళ్లు డాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. తొలుత రోహిత్ శర్మ, కోహ్లీ డ్యాన్సులు చేయగా ఆ తర్వాత మిగిలిన క్రికెటర్లు పాదం కలిపారు. అదిరిపోయే ఆ డ్యాన్సులు అభిమానులకు మధురానుభూతులు మిగిల్చాయి. విశ్వ విజేతలకు నిలిచిన తమకు లభించిన ఆతిథ్యంపై క్రికెటర్లు కాస్త భావోద్వేగానికి కూడా గురయ్యారు. వాంఖడేలో జగజ్జేతలుగా నిలిచిన క్రికెటర్లను సన్మానించిన బీసీసీఐ ఆ తర్వాత నజరానాగా ప్రకటించిన రూ.125 కోట్ల చెక్కును అందించింది. బీసీసీఐ సెక్రటరీ జై షా ఈ చెక్కును అందించారు. టీమిండియా రోహిత్ శర్మ మాట్లాడుతున్నప్పుడు వాంఖడే దద్దరిల్లిపోయింది. రోహిత్ శర్మ తల్లిదండ్రులు కూడా తన కుమారుడు సాధించిన ఘనతను వాంఖడేలో ప్రత్యక్షంగా చూసి భావోద్వేగానికి గురయ్యారు. మెరైన్ డ్రైవ్‌లో ప్రారంభమైన టీమిండియా విజయోత్సవ ర్యాలీ వాంఖడే వరకు అంగరంగ వైభవంగా సాగింది. అనుకున్న సమయం కంటే సుమారు రెండు గంటలు ఆలస్యంగా ర్యాలీ ప్రారంభమైనా అభిమానులు మాత్రం ఏమాత్రం నిరుత్సాహపడకుండా వెయిట్ చేశారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. వారికి అభివాదం చేస్తూ టీమిండియా ప్లేయర్లు సైతం ముందుకు సాగారు. ఓ దశలో విజయోత్సవ ర్యాలీలో టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కలిసి ట్రోఫీని పైకెత్తి అభివాదం చేశారు. ఇది చూసిన ఫ్యాన్స్ సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ అపురూప దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లలో బంధించేందుకు పోటీ పడ్డారు. సముద్ర తీరాన జరిగిన ఈ ర్యాలీలో ఇసుక వేస్తే రాలనంత జనం కన్పించారు. భారత ఆటగాళ్లకు మద్దతు తెలిపారు. విక్టరీ పరేడ్ ముగిసిన అనంతరం ప్లేయర్లంతా వాంఖడే స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీసీసీఐ ఆటగాళ్లను ఘనంగా సత్కరించింది.

### ప్రత్యేక ఆకర్షణ పాండ్యా

ముంబై కెప్టెన్‌గా రోహిత్‌ను తొలగించి పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపై విమర్శలు చేసిన ముంబైకర్లు.. అదే వాంఖడే స్టేడియంలో పాండ్యా పాండ్యా అంటూ నినాదాలు చేశారు. ఐపీఎల్ సమయంలో పాండ్యా కెప్టెన్సీని తీవ్రంగా విమర్శించిన వారే ఇప్పుడు అదే మైదానంలో పాండ్యా పాండ్యా అని నినదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత ఆటగాళ్లు నిర్వహించిన విక్టరీ పరేడ్ నభూతో న భవిష్యత్‌గా సాగింది. ఆటగాళ్ల సన్మాన కార్యక్రమంలో భారత క్రికెట్ జట్టుకు బీసీసీఐ రూ.125 కోట్ల ప్రైజ్ మనీని అందజేసింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా స్టేడియంలోని పోడియంపైకి వచ్చి తమ భావోద్వేగాలను వ్యక్తం చేశారు. సన్మానం తర్వాత భారతఆటగాళ్లు అభిమానుల వైపునకు తాము వెళ్లి సంతకం చేసిన బంతులను వారికి అందజేశారు. కొంతమంది అభిమానులు ఆటగాళ్లతో సెల్ఫీలు దిగారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, రాహుల్ ద్రవిడ్ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. భావోద్వేగాలతో ఆటగాళ్లు అశేష అభిమాన జనాన్ని అలానే చూస్తూ ఉండిపోయారు. చాలామంది ఆటగాళ్లు భావోద్వేగంతో వస్తున్న కన్నీళ్లను అదుపు చేసుకుని సంబరాల్లో పాల్గొన్నారు.

# అధికారం పోయిందని బాధపడటం రాజకీయ నాయకుని లక్షణం కాదు

చెందిన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకు ప్రజా తీర్పే శిరోధార్యమన్నారు. వారు ఏ పాత్రను అప్పగిస్తే దానిని చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం అన్నారు. దానికి గెలుపోటములతో సంబంధం ఉండదని హితబోధ చేశారు. ప్రజల్లో కలిసి ఉంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన సాగునీరు, తాగునీరు, నిరంతర విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎంఆర్ఎఫ్ వంటి అనేక పథకాలను కూడా నేటి కాంగ్రెస్ కొనసాగించకపోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతోందని అవేదన వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి సాధించడమే బీఆర్ఎస్ అంతిమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. గెలుపోటములకు అతీతంగా నిరంతర కృషి కొనసాగించడమే మన కర్తవ్యమన్నారు. అన్నివర్గాలను కడుపులో పెట్టుకొని తెలంగాణను బాగు చేస్తున్న మన పాలన పోతుందని ఎవరూ అనుకోలేదన్నారు. జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతోందన్నారు. ఎన్నికల ఫలితాలతో దేశ రైతాంగం బాధపడిందన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతో పాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందన్నారు.

# రియాక్షన్ ఉంటుంది బాబూ

కిందట కేసు పెట్టి ఏ రకంగా జైల్లో పెట్టారో మనమంతా చూస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవే జరుగుతున్నాయని దుయ్యబట్టారు. ఆయన మంచి వ్యక్తి కాకుంటే వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తారా? అని ప్రశ్నించారు. కేవలం టీడీపీ, చంద్రబాబు నాయుడికి ఓటు వేయలేదన్న కారణంతో ఆస్తుల విధ్వంసానికి పాల్పడి, తిరిగి దొంగ కేసులు బనాయిస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఇంత దారుణమైన పాలన గతంలో ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో జగన్ ఏం చేశాడు కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలను ఇళ్ల వద్దకే అందజేశారు రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు శిశుపాలుడి మాదిరిగా మీ పాపాలు పండుతాయి అన్నింటికీ బుద్ధి చెబుతాం ప్రజలకు మంచి చేయాలి కానీ ఈమాదిరి రాజకీయాలు చేయకూడదు ప్రజలు అన్నీ గుర్తించుకుని లెక్కచెబుతారు" హెచ్చరించారు. "చంద్రబాబు నాయుడులో మార్పు రావాలి మోసపూరిత హామీలు ప్రజలు నమ్మడం వల్ల ఆయన అధికారంలోకి వచ్చారు ప్రజలకిచ్చిన హామీల అమలు ఏమైంది రైతులు, తల్లులు, అక్కచెల్లెమ్మలకు ఇస్తామన్న సాయం ఎక్కడ, వారంతా ఎదురుచూస్తున్నారు ఖరీఫ్ మొదలైనా రైతు భరోసా అతీగతీలేదు ఇవి చేయకుండా దొంగ కేసులతో హేయమైన రాజకీయాలకు పాల్పడుతున్నారు మా పార్టీ నేత పిన్నెల్లిని ఈవీఎం కేసులో అరెస్ట్ చేయలేదు తప్పుడు హత్యాయత్నం కేసు పెట్టి అరెస్ట్ చేశారు" అని జగన్ మండిపడ్డారు. పార్టీ అధినేత నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి టీడీపీ నాయకుడు ఒక రెడ్ బుక్ పెట్టుకుని అన్యాయంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దాడులు సరికాదని జగన్ వ్యాఖ్యానించారు. "ప్రజలు అన్నీ గమనిస్తున్నారు చంద్రబాబు ఎల్లకాలం మీ ప్రభుత్వం కాదు, ఎల్లకాలం మీ రోజులు కాదు మీ పాపాలు పండుతాయి, తప్పుడు రాజకీయాలు మానుకోండి చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి తెరతీస్తున్నారు ఇలాంటివి ప్రోత్సహించకూడదు ఇది చాలా దుర్మార్గం చంద్రబాబును హెచ్చరిస్తున్నా, ఇలాగే జరిగితే మున్ముందు ఎవరూ ఊరుకోరు కచ్చితంగా రియాక్షన్ ఉంటుంది" తీవ్రస్థాయిలో వైఎస్ జగన్ విరుచుకుపడ్డారు.

# బీఆర్ఎస్ ఎక్కడుందో టార్చ్‌తో వెదుక్కుంటున్నారు

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు.

### - టార్చ్ లైట్ వేసుకుని బీఆర్ఎస్ కోసం వెదుక్కుంటూ జనం వస్తారన్న కేసీఆర్

" కొద్ది రోజుల్లోనే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని " కేసీఆర్ గురువారం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్‌లో కొంత మంది నేతలతో ఈ వ్యాఖ్యలు చేశారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయ గాథలు లేవని, తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఎటువంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే యాభై ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని నే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని జోస్యం చెప్పారు.

### కేసీఆర్ టార్చ్ లైట్ వ్యాఖ్యలకు రేవంత్ సెటైర్

ప్రజలే టార్చ్ లైట్ పెట్టుకుని బీఆర్ఎస్ కోసం దేవులాడుకుంటూ వస్తారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనే రేవంత్ స్పందించారు. కేసిఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు. అసలు బీఆర్ఎస్ లేదన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఆ తర్వాత ఫోకసంతా అభివృద్ధిపైనే ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సమస్యల పరిష్కారంపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాని, హెూంమంత్రితో భేటీ

రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాని, కేంద్రమంత్రిని కలిశామని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. గోదావరి పరిసరాల్లోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కోరామని వేలం లేకుండా సింగరేణికి బొగ్గు గనులను కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఐటీఆర్ ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఐటీఆర్ఎస్ ప్రాజెక్టును పునరుద్ధరించాల్సిందిగా ప్రధానికి విన్నవించాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేయాలని కోరామని సీఎం, డిప్యూటీ సీఎం మీడియాకు తెలిపారు.

# నరేంద్ర మోదీతో రేవంత్ రెడ్డి భేటీ

పలు వినతి పత్రాలు సమర్పించింది.

### - సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కి బొగ్గు బ్లాకుల కేటాయింపు

- సింగరేణి ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్థ. ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి 51శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49శాతం ఈక్విటీ వాటా ఉంది.
- కేంద్రం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో సింగరేణి ఏరియాలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాకును చేర్చారు. మైన్స్ అండ్ మినరల్స్ డెవెలప్మెంట్ అండ్ రెగ్యులేషన్ (ఎంఎండీఆర్) చట్టంలో ఉన్న సెక్షన్ 11 ఏ / 17(ఏ) (2) ప్రకారం ఈ గనిని వేలం వేసే గనుల జాబితా నుంచి తొలగించాలి. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ గనిని సింగరేణికి కేటాయించాలని కోరుతున్నాను.

### ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)

- ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకుంది. కానీ ఇప్పటి వరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదు. తెలంగాణకు ఐఐఎం మంజూరు చేయాలని అభ్యర్థిస్తున్నాను.
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో అందుకు సరిపడేంత భూమి అందుబాటులో ఉంది. ప్రత్యామ్నాయంగా, ఎక్కడైనా భూమిని కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్ట్

- 2010లో అప్పటి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు రెండు నగరాలకు ఐటీఐఆర్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది.
- కొత్త ఐటీ కంపెనీలు, ఐటీ స్పేస్ డెవలపర్‌లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించింది.
- 2014లో ప్రభుత్వం మారడంతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. హైదరాబాద్ లో తిరిగి ఐటీఐఆర్ ప్రాజెక్ట్ పునరుద్ధరించాలని కోరుతున్నాను.

### కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ

- రాష్ట్ర పునర్విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చింది.ల

- 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ వ్యాగన్ తయారీ కేంద్రానికి బదులుగా కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.
- దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరయ్యాయి. కానీ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని రైల్వే శాఖ ప్రకటించింది.
- కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలి

- హైదరాబాదులో సెమీకండక్టర్ ఫ్యాబ్స్‌ను స్థాపించడానికి పేరొందిన కంపెనీలు ఆసక్తి కనబరిచాయి.
- ఈ ప్రతిపాదనలన్నీ ప్రస్తుతం ఇండియా సెమీకండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నాయి. ఇండియా సెమీకండక్టర్ మిషన్లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని విన్నవిస్తున్నాను.

### రాబోయే 5 ఏండ్లలో 25 లక్షల ఇళ్లను మంజూరు చేయాలి

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ (పిమే) తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇండ్లు మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవటంతో అప్పుడు తక్కువ సంఖ్యలో కేటాయించారు.

- 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో 3 కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో తెలంగాణకు 25 లక్షల ఇండ్లను మంజూరు చేయాలని కోరుతున్నాను. పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల విధివిధానాలను రూపొందించేందుకు సంసిద్ధంగా ఉంది.

### పెండింగ్‌లో ఉన్న బీఆర్జీఎఫ్ గ్రాంట్‌ల విడుదల

లి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (బీఆర్జీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకుఅయిదేండ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించింది. ఒక్కో ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేసింది.
లి వీటికి సంబంధించి 2019-20, 2021-22, 2022-23 మరియు 2023-24 సంవత్సరాలకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలని కోరుతున్నాను.

### రక్షణ శాఖ భూముల బదిలీ

- హైదరాబాద్లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్%-%కరీంనగర్ రహదారి, హైదరాబాద్ నాగ్ పూర్ (జాతీయ రహదారి 44)పై ఎలివేటేడ్ కారిడార్లను నిర్మించ తలపెట్టింది. ఈ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను బదిలీ చేయాలని కోరుతున్నాను.
- వీటితో పాటు హైదరాబాద్ సిటీలో రహదారుల విస్తరణతో పాటు రవాణా సదుపాయాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని అభ్యర్థిస్తున్నాను.
- ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్ (ఆర్‌ఐసీ) కి లీజుకు ఇచ్చిన 2462 ఎకరాల భూములను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది.

### ఖమ్మంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు

- రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఖమ్మం జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.
- ఈ ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయి. ఖమ్మం జిల్లాలో ఈ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థిస్తున్నాను.

### రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం

- జాతీయ రహదారుల అభివృద్ధిలో బాగంగా భారత్మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డులో ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు జాతీయ రహదారి) నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 50 శాతం భూసేకరణకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఇవ్వటంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉంది. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలని కోరుతున్నాను.

- హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయుక్తంగా ఉండే రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) కూడా జాతీయ రహదారిగా గుర్తించాలి. భారత్ మాల పరియోజనలో ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలి

- తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరముంది.
- జగిత్యాల పెద్దపల్లి కాటారం, దిండి దేవరకొండ మల్లెపల్లి నల్గొండ, భువనగిరి చిట్యాల, చౌటుప్పల్ అమనగల్ షాద్నగర్ సంగారెడ్డి, మరికల నారాయణపేట రామసముద్ర, వనపరి కొత్తకోట గద్వాల మంత్రాలయం, మన్నెగూడ వికారాబాద్ తాండూరు జహీరాబాద్ బీదర్, కరీంనగర్ సిరిసిల్ల కామారెడ్డి ఎల్లారెడ్డి పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు గద్వాల రాయచూరు, కొత్తపల్లి హుస్నాబాద్ జనగాం హైదరాబాద్, సారపాక ఏటూరునాగారం, దుద్దెడ కొమురవల్లి%-%యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్రోడ్డు, జగ్గయ్యపేట వైరా కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కోరుతున్నాను.

### కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలు:

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని కోరుతున్నాను.

# నివేదా..35 చిన్నకథ కాదు

నిన్నుకోరి, జై లవకుశ, వకీల్ సాబ్, శాకినీ డాకినీ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన నివేదా థామస్ ఈ మధ్య కాలంలో కాస్త సినిమాలను తగ్గించింది. తాజాగా '35 చిన్న కథ కాదు' సినిమాలో నటించింది. ఆ సినిమాకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసిన సమయంలో సోషల్ మీడియాలో రకరకాలుగా పుకార్లు షికార్లు చేశాయి. సినిమాలో నివేదా భార్యగా, తల్లిగా కనిపించబోతుంది. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియా ద్వారా చిత్ర యూనిట్ సభ్యులు షేర్ చేయడంతో చాలా మంది కూడా నివేదా పెళ్లి అయ్యిందని, ఇతడే భర్త అన్నట్లుగా ప్రచారం చేశారట. ఆ విషయాన్ని నివేథా తాజా కార్యక్రమంలో చెప్పుకొచ్చింది. ఒబెనీ ఖీ।జీట – అంబానీల సంగీత్‌ని ఊపేయడానికి దిగాడు! ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ లో నివేదా మాట్లాడుతూ... ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఫోటోను చూసి చాలా మంది నాకు పెళ్లి అయ్యిందని ప్రచారం చేశారు.

ఆ విషయాలను మా అమ్మ నా వద్దకు తీసుకు వచ్చింది. అమ్మ ఆ ఫోటోలను నాకు పంపించింది. నాకు మీరు ఎప్పుడు సంబంధం చూశారు అన్నాను. ఈ సినిమాలో విశ్వదేవ్ కి భార్యగా నివేదా థామస్ నటించింది. అతడిని చూపిస్తూ నాకు పెళ్లి అయ్యింది, ఇతడే నా భర్త, వీళ్లు ఇద్దరు నా పిల్లలు అంటూ సరదాగా వ్యాఖ్యలు చేసింది. తిరుపతి నేపథ్యంలో సాగే ఈ సినిమాను రానా సమర్పిస్తున్నాడు. నంద కిషోర్ ఇమాని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా లో నివేదా నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు అంటున్నారు.




# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## – మ్యూజిక్ సిట్టింగ్‌లో కూర్చున్న చిరు



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఒకప్పుడు మ్యూజిక్ సిట్టింగ్స్ ను చిత్ర యూనిట్ సభ్యులు అంతా కలిసి కూర్చుని నిర్వహించే వారు. కానీ ఇప్పుడు మాత్రం విదేశాల్లో, ఎక్కడో హాలీడే స్పాట్స్ లో దర్శకుడు మరియు సంగీత దర్శకులు మాత్రమే పాల్గొంటున్నారు. ఆ పద్ధతికి స్వస్థి చెప్పి మెగాస్టార్ ఇలా ఎ÷–లాన్ చేశారు. ఒబెనీ ఖీ।జీట – అంబానీల సంగీత్‌ని ఊపేయడానికి దిగాడు! దర్శకుడు, సంగీత దర్శకుడితో పాటు హీరో చిరంజీవి మరియు ఇతర సాంకేతిక వర్గం కూడా ఈ మ్యూజిక్ సిట్టింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి పాత సినిమాలకు చెందిన కొన్ని పాటలను కీరవాణి తన టీం తో పాడటంతో పాటు సంగీత కచేరి నిర్వహించారు. సంగీత దర్శకుడు కీరవాణి సంగీత కచేరికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ రోజులను గుర్తు చేస్తూ చిరంజీవి ఈ వీడియోను షేర్ చేయడంతో పాటు కీరవాణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. అందరు హీరోలు దర్శకులు ఇలాగే ఎ÷–లాన్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.మరోవైపు సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' సినిమా పనులు శరవేగంగా జరుగు తున్నాయి. సినిమా డబ్బింగ్ వర్క్ మొదలైనట్లు నిర్మాణసంస్థ ఓ అప్‌డేట్ షేర్ చేసింది. దీనికి సంబంధించిన పనులు ఈరోజు ప్రారంభమయ్యాయని పేర్కొంది. షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపింది. ప్రేక్షకులంతా జనవరి 10న అద్భుతమైన అనుభూతిని పొందడానికి సిద్ధంగా ఉండాలని కోరింది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో 'విశ్వంభర' తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలిచిపోనుంది. అంతేకాదు, సోషియో ఫాంటసీ మూవీ కావడంతో వీఎఫ్‌ఎక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్స్ ఉండనున్నట్లు ఎప్పటినుంచో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ హీరోయిన్ త్రిష , ఆషికా అధికారికంగా జాయిన్ అయ్యారు. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. సంగీత దర్శకుడు కీరవాణికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. 'విశ్వంభర' మ్యూజిక్ సిట్టింగ్స్‌కు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. 'గతంలో పాటలు కంపోజ్ చేయాలంటే డైరెక్టర్ ఆధ్వర్యంలో మూవీ టీమ్ అంతా కూర్చొని పాటల గురించి చర్చించేది. ఆ తర్వాత పాటన్న ÷నైల్ చేసేవారు. కానీ, ఇప్పుడు ఆ రోజులు మారిపోయాయి. 'విశ్వంభర'తో మళ్లీ ఆ ఆనవాయితీని కీరవాణి గుర్తుచేశారని ఆ వీడియోకు చిరు బ్యాక్‌గ్రౌండ్ వాయిస్ ఇచ్చారు. ఈరోజే జన్మించిన మా 'ఆస్కారుడు' కీరవాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో చిరంజీవి హనుమంతుడి భక్తుడిగా కనిపించనున్నాడు. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా అదిరిపోయేలా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో ప్రతినాయకుడిగా బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ నటించబోతున్నాడు.



# వెంకీ సినిమాకు క్లాప్ కొట్టిన అల్లు అరవింద్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి వారి కాంబినేషన్లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం. 58 కోసం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రెండు హిలేరియస్ హిట్‌ల– ఈ2, ఈ3 తర్వాత వారు ఒక ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు.

దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత గ్రాండ్‌గా ప్రారంభమైంది.

ముహూర్తం షాట్‌కు సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచాన్ చేయగా, గీతా ఆర్ట్స్ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్ లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్.

ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

ఈ ముగ్గురూ ఇప్పటికే రెండు బ్లాక్‌బస్టర్‌లను అందించిన నేపథ్యంలో, వారి కాంబినేషన్‌లో మరో చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
ప్రేక్షకులు మునుపెన్నడూ లేని అనుభూతిని అందించడానికి టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు.

# జీబ్రా సినిమాలో సత్య డిఫరెంట్ రోల్




టాలీవుడ్ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన మోషన్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. ఇదిలావుంటే సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి బర్త్ డే విషెస్ తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు.యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్పా సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# అందగన్ పేరుతో అంధధూన్ రీ మేక్


ఆరేండ్ల క్రితం బాలీవుడ్‌లో వచ్చి సంచలన విజయం సాధించిన చిత్రం 'అంధధూన్' దానిని ఇప్పటికే తెలుగు, మలయాళ, కన్నడ సినిమాల్లో రిమేక్ చేసి విడుదల కూడా చేశారు. అయితే అదే సమయంలో తమిళంలోనూ ప్రశాంత్ హీరోగా 'అందగన్' పేరుతో మొదలు పెట్టారు. ప్రశాంత్ తండ్రి ప్రముఖ డైరెక్టర్ త్యాగరాజన్ తన సొంత నిర్మాణ సంస్థ స్టార్ మూవీస్ పతాకంపై నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. అయితే చాలాకాలం తర్వాత ఈ సినిమా నుంచి అప్డేట్ వచ్చింది. తాజాగా ఈ చిత్రాన్ని ఆగస్టులో విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అయితే, విడుదల తేదీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ 'అందగన్' చిత్రంలో హిందీలో ఆయుష్మాన్ ఖురానా పోషించిన పాత్రను ప్రశాంత్ చేస్తుండగా రాధికా ఆప్టే పాత్రలో ప్రియా ఆనంద్ టబు పాత్రను సిమ్రాన్ చేస్తుండగా ఇతర ముఖ్య పాత్రల్లో కార్తీక్, యోగిబాబు, ఊర్వశి, కేఎస్ రవికుమార్, మనోబాలా, వనిత విజయకుమాన్, సెమ్మలర్, పూవైయార్ తదితరులు నటించారు. రవియాదవ్ ఛాయాగ్రహణం అందించిన ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం సమకూర్చారు. ఇదిలాఉండగా ఈ సినిమా షూటింగ్ 2021 జూన్‌లోనే పూర్తయింది. కానీ, పలు కారణాలతో ఈ సినిమా విడుదలలో తీవ్ర జాప్యం నెలకొంది. సంక్రాంతికి ఈ చిత్రం పోస్టర్‌ను విడుదల చేయగా, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సినిమాను ఆగస్టులో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. కాగా, అగ్ర హీరో విజయ్ నటించిన 'ది గోట్' చిత్రంలో ప్రశాంత్ ఓ ముఖ్య పాత్రను పోషించగా ఈ చిత్రం సెప్టెంబరులో విడుదల కానుంది.



# పటాన్ చెరువులో మకాం వేసిన విజిలెన్స్ అధికారి

## - ఆరోపణలపై విజిలెన్స్ అధికారి ఆరా

- నాలుగు గంటల పాటు పలువురిని విచారణ - భయపెట్టి లేఖలు రాయించుకున్నట్లు విచారణలో వెల్లడి
- 22 లైసెన్స్ పేరుతో రెండు కొట్లు హాం ఫట్, పటాన్ చెరువు మార్కెట్ యార్డు సూపర్వైజర్, ఉన్నత శ్రేణి అధికారి బాగోతం వెలుగులోకి
- లైసెన్స్ లు 7 సూపర్వైజర్,15 నావంటు పంచుకున్న అధికారి
- పటాన్ చెరువు మార్కెట్ తప్ప,బయట వాళ్లకు పెద్దపీఠం వేసిన మనస్సున్న మహారాజు
- బోయిన్ పల్లి ,ముసపేట్, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలకు చెందిన వారికి కట్టపెట్టిన్నట్లు సమాచారం.?





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### "ప్రజా ప్రశ్న న్యూస్ పేపర్లో వచ్చిన కథనానికి సూమోటోగా

తీసుకున్న రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ అధికారి పద్మ హర్ష"నిన్న పటాన్ చెరువు మార్కెట్ యార్డులో ఉదయం 9:38 నిమిషాలకు చేరుకున్నారు.మార్కెట్లో అధికారులతో ఇబ్బందులు పడుతున్న కమీషన్ ఏజెంట్లు,గ్రేన్ మర్చెంట్స్ ని కార్యాలయానికిపిలుపిచ్చుకొని సమస్యలు పైఆర తీశారు.ఒక్కొక్కరితో సుమారు గంటకు పైగా చర్చించి ఆపై మీకు జరిగిన ఇబ్బందులు, మీమ్మల్ని భయబ్రాంతులకు గురి చేసిన అధికారుల వివరాలతో పాటు వారు మా నుంచి వసూల్ చేద్దాం అనుకున్న విషయాల్ని లేఖలో వివరంగా వర్తకులు పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీ బాలాజీ ట్రేడర్స్ వర్తకుడు బాలాజీని ప్రత్యేకంగా ఆరతీయగా భయటపడ్డ వాస్తవాలు.ఇలావరస పెట్టి పలువురు అధికారికి విషయాలు వెల్లడించారు.మరి కొందరు మరో అడుగు ముందుకేసి పటాన్ చెరువు మార్కెట్ యార్డులో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న మహబూబ్ మార్కెట్లో సమస్యలకు సూత్రధారి అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.

నిజాయితీ నిష్పక్షపాతంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మాలో ఉన్న చిన్న చిన్న లోటుపాట్లు తెలుసుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.వ్యాపారంలో బాధలు చూట్టుముట్టిన ఏనాడూ భయపడలేదు కానీఉన్నత శ్రేణి అధికారి నయవంచనకు నరకం చూశామని వారి బాధను వ్యక్తపరిచారు.దయచేసి ఇప్పటికైనా మా సమస్యలు మీ ద్వారా తొలిగి పోతాయని ఆశాభావం వ్యక్తం చేస్తుమన్నారు.మీకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, డిపార్ట్మెంట్ విజిలెన్స్ అధికారి పద్మ హర్ష.

నిన్న ఉదయం మంత్రి 11:00 సమయంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకుని అధికారులు లేని ఖాళీ కూర్చీలు దర్శనం ఇవ్వడంతో ఆవేశం కట్టలు దాటి అందుబాటులో ఉన్న సిబ్బందితో ప్రతి రోజూ కార్యాలయంలో ఇదే విధంగా కొనసాగుతుందా అంటూ ఆరా తీశారు.మంత్రి ప్రశ్నలకు మాటలు రాక ముగబోయిన అధికారులు.ఇలా అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### ఉన్నత శ్రేణి అధికారి విచారణలో హాస్యాస్పద విషయాలు

పటాన్ చెరువు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు లేవు, శ్రీ బాలాజీ ట్రేడర్స్ వర్తకుడు బాలాజీ విషయం నాకు తెలియదంటు దాటి వేసిన ఉన్నత శ్రేణి అధికారి.నేనంటే గిట్టని వాళ్ళు నాపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని సమాధానం సెక్రటరీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.మార్కెట్ సూపర్వైజర్ మహబూబ్:

పటాన్ చెరువు మార్కెట్ యార్డులో గత కొంత కాలంగా కమీషన్ ఏజెంట్లను, ట్రేడర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం వాస్తవమేనని, అదిగాక వారినుంచి కొంతమేరకు వసూళ్లు చేసినట్లు కూడా నిజమే అంటూ ఒప్పుకున్నాడు.లైసెన్స్ విషయానికి వస్తే ఏడు లైసెన్స్ లు సూపర్వైజర్ మహబూబ్, మిగతా పదిహేను ఉన్నత శ్రేణి అధికారి తన సంబంధీకులకు ఇచ్చినట్లు విచారణలో వెల్లడైన్నట్లు విశ్వసనీయ సమాచారం.

### గతంలో గుడ్డిమల్కపూర్ మార్కెట్లో లైసెన్స్ రద్దు

భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చోటు చేసుకొని సంఘటన .నూతనంగా తెలంగాణ రాష్ట్రం జూన్ 02,2014 న ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే.కానీ నగరం నడిబొడ్డున ఉన్న ఫ్రూట్ మార్కెట్ యార్డులో అప్పట్లో లైసెన్స్ లు గందరగోళం నెలకొంది.సుమారు 150 లైసెన్స్ లు జారీ చేసిన గుడ్డిమల్కపూర్ మార్కెట్ యార్డు అధికారులు.ఈ తతంగమంతా మార్కెట్ యార్డు గ్రేడ్ వన్ అధికారి ప్రవీణ్ రెడ్డి, పాలకమండలి ఛైర్మన్ గౌడ్ కలిసి నూటయాభై లైసెన్స్ లో అవకతవకలు జరిగినట్లు సాక్షాతూ అప్పటి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి వెళ్లడంతో, చరిత్రలో ఏ రాష్ట్రముఖ్యమంత్రి తీసుకొని నిర్ణయం మాజీ సిఎం కేసిఆర్సెక్రటరీ ని సస్పెండ్ చేస్తూ, అలాగే పాలకమండలిని రద్దు చేశారు.అయితే డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉన్నత అధికారులు రంగప్రవేశం చేసి150 లైసెన్స్ లో "తక్ పట్టి" తీసుకున్న వారిని పక్కకు పెట్టిమిగతా లైసెన్స్ లు రద్దు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఇదే సాంప్రదాయంపటాన్ చెరువు మార్కెట్ యార్డులో జారీ చేసిన "22 లైసెన్స్ లు వర్తిస్తుందా ? లేక రద్దు చేస్తారా అదిగాక కొనసాగుతుందా అధికారులే వెల్లడించాలి.అదిగాక పటాన్ చెరువు మార్కెట్ యార్డులో ఉన్న కమీషన్ ఏజెంట్లు,గ్రేన్ మర్చెంట్స్ కొత్తగా ఇచ్చిన లైసెన్స్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో విజిలెన్స్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ పటాన్ చెరువు రామచంద్ర పూరం కార్యాలయంలో అధికారులకుఫిర్యాదు చేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతేవ్యవసాయ శాఖామంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సిఎం రేవంత్ రెడ్డి ని కలుస్తాం అన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## విద్యార్థుల భవిష్యత్తుతో ప్రైవేట్ పాఠశాలల ఆటలు

- యుడైస్ లో పొందపరచని విద్యార్థుల వివరాలు
- రాడి క్లిప్ ప్రైవేటు స్కూల్ ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్






బాలానగర్ (ప్రశ్న న్యూస్) విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు అందులో భాగంగా బాల్నగర్ ఐడిపిఎల్ లో ఉన్న రాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యజమాన్యం పిల్లల జీవితాలతో చెలగాటమాడుతుందని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. జూన్ 23 నుండి విద్యార్థుల సంబంధించిన వివరాలు ఆధార్ కార్డు భర్త సర్టిఫికెట్ వంటివి ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేయాలి. రెండవ తరగతిలో తమ కూతురిని వేస్తే సంవత్సరం గడిచిపోతున్న ఇప్పటివరకు యుడైజ్ లో పేరు నమోదు చేయలేదని దానితో తమ కూతురి భవిష్యత్తు దెబ్బతింటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన యుడైస్ లో పిల్లల పేర్లను నమోదు చేయాలి వాస్తవానికి ప్రభుత్వ అనుమతులు ఉన్న స్కూళ్లకు మాత్రమే యు డైస్ ఆన్లైన్ సర్వీస్ వర్తిస్తుంది అందులో పిల్లల పేర్లను నమోదు చేస్తే వారికి సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పద్ధతిని ప్రతి ప్రైవేట్ స్కూలు పాటించాలి అయితే బాలనగర్ ఐడిపిఎల్ లో ఉన్న రాడ్ క్లిప్ స్కూలు యజమాన్యం పాటించడం లేదని దానితో తమ విద్యార్థుల జీవితాలు వెనకబడిపోతాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పూర్తిస్థాయి విచారణ చేసి స్కూల్ ను సీజ్ చేయాలని సుష్మిత కోరారు.

## నల్లమల పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

### - నేడు పలు ప్రాంతాల్లో మంత్రి జూపల్లి సందర్శన

నాగర్‌కర్నూల్ (ప్రశ్న న్యూస్) : నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో, టెంపుల్, రివర్ టూరిజం సమూహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమలను పర్యాటక హాబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం జూలై 5, 6వ తేదీల్లో నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు. మన్ననూర్‌లోని ఈఈసీ, ఎ÷-లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయో ల్యాబ్, వ్యూ పాయింట్, కదలైవనం సందర్శన, బ్రెహ్మపూర్ ఆలయ దర్శనం, మ్లలెల తీర్థం జలపాతం, వజ్రాల మడుగు, అక్టోపస్ వ్యూ పాయింట్ సందర్శన, జూలై 6న.. అక్కమాంబ బిల్లం, రివర్ బోటింగ్, మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనం, గీసుగండీ రివర్ పాయింట్, గున్నంపేట, రాయలగండి, అంతర్‌గంగా సందర్శన, మన్ననూర్ జంగిల్ రిసార్ట్, ప్రతాపరుద్రుని కోటను సందర్శిస్తారు.

## తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులు, 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాలో భారీ వానలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ప్రజా ప్రతినిధుల వత్తిడితోనే అధికారులు సక్రమంగా డ్యూటీ చేయడం లేదా.?

- ఉప్పల్ సర్కిల్ ఏసీపీ పై ఆగ్రహం, కాప్రా సర్కిల్ ఏసీపీ పై మౌనం ఎందుకు.?
- అధికారుల అవినీతి కంటే కార్పొరేటర్ల వాళ్ల షాడోల అవినీతి ఎక్కువ.?
- ఎమ్మెల్యేలు అధికారులను తిట్టేముందు మొదట మీ కార్పొరేటర్ లను మందిలించండి
- భార్యల అధికారం, భర్తల పెత్తనం అంతా దోపిడీ రాజ్యమేనా.?



(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)

ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించిన అధికారుల సమావేశం ఒక్కసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం తప్పేమీ కాదు. అలా అని కార్పొరేటర్లు వాళ్ల షాడోలు చేసే అవినీతిని ఆయన మందలించకపోవడం పై ఇప్పుడు చర్చ జరుగుతోంది.జులై రెండో తారీఖున ఉప్పల్ జిహెచ్ఎంసి ఆఫీస్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అక్కడ ఉన్నటువంటి టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ వెంకటరమణ పై మండి పడడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఏసిపి వెంకటరమణ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడని బాగా అవినీతికి పాల్పడ్డాడని పేదవాడు ఇల్లు కడుతుంటే వాళ్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతనిపై చాలా ఫిర్యాదులు ఉండడంవల్ల ఎమ్మెల్యే అతనిని నిలదీయడం హెచ్చరించడం వరకు బాగానే ఉన్నా అతను తప్పు చేశాడు ఎమ్మెల్యే మందలించాడు ఇంతవరకు ఓకే కానీ అక్కడ అంతా మంది ఉండంగా అంతా మందిలో ఒక ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ అధికారిని దొంగ నా కొడుకు అని సంబోధించడం ఎంతవరకు సమంజసం అని జిహెచ్ఎంసి అధికారులు మదన పడుతున్నారు. తప్పు చేస్తే చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని అంతేకానీ అంత మందిలో ఒక ఏసీపీని అలా సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సక్రమంగా పని చేయకపోవడానికి కారణం మీలాంటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు కారణమని ప్రభుత్వ ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారు. తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడానికి కారణం మీలాంటి ప్రజాప్రతినిధులే కదా అని చెప్పుకొచ్చారు. అ డివిజన్లోని కార్పొరేటర్ల తో వాళ్ల షాడోలతో తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని మేము మా పని సక్రమంగా చేస్తుంటే కార్పొరేటర్ల ఒత్తిడి వల్లే మా పని మేము సక్రమంగా చేయడం లేదని అధికారులు చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే మా అధికారులను దూషించే ముందు మీ కార్పొరేటర్ల వైపు కూడా ఒకసారి చూడవలసిందిగా అధికారులు కోరుతున్నారు.

మా పనిని మీ కార్పొరేటర్లు సక్రమంగా చేయనిస్తే కదా.? ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్లే కదా మాకు ఈ చెడ్డ పేరు వస్తున్నది. ప్రజా ప్రతినిధుల అవినీతి అక్రమాల వల్లే మా జిహెచ్ఎంసి అధికారులకు చెడ్డ పేరు వస్తుందని జిహెచ్ఎంసి అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏమైనా ఒక అధికారిని అలా దూషించడం ముమ్మాటికి తప్పేనని మమ్మల్ని అనే ముందు మీరు మీ కార్పోరేటర్లు, మీ కింద పని చేసే నాయకులు కరెక్ట్ గా ఉన్నారా.? అని అధికారులు ఎమ్మెల్యే ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉప్పల్ ఎమ్మెల్యే వాస్తవ పరిస్థితి తెలుసుకొని మాట్లాడవలసిందిగా అధికారులు కోరుతున్నారు. మమ్మల్ని దొంగ నా కొడుకు అనే ముందు ఇదే మాట మీ కార్పొరేటర్లని వాళ్ల షాడోలని అనగలరా.? అక్రమ నిర్మాణాలలో కార్పొరేటర్లే ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అక్రమ కట్టడాలని ప్రోత్సహిస్తున్నారని మా పని మమ్మల్ని చేయనీయడం లేదని అధికారులు తమ బాధలను చెప్పుకుంటున్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే లు వాస్తవ పరిస్థితి తెలుసుకొని అక్రమ నిర్మాణాలలో తలదూర్చకుండా అప్పుడు అధికారులు తప్పు చేస్తే మీరు దూషించిన, శిక్షించిన మేము సిద్ధమని అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా లంచాలకు అవినీతికి అలవాటు పడ్డ అధికారులను ఉప్పల్ ఎమ్మెల్యే హెచ్చరించడం తప్పేమీ కాదు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588